18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 | పేజీలు 12

గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నం ...

## పట్టించుకోని అధికార యంత్రాంగం.

**నింబగల్లులో ప్రధాన రహదారిలో నదులను తలపిస్తున్న మురుగునీరు.**

**దుర్వాసన వెదజల్లుతున్న మురుగునీటి కాలువలు.**



ఉరవకొండ, మేజర్ న్యూస్ :

మండలంలో పారిశుద్ధ్యం అద్వానంగా తయారైంది. రహదారుల పైన మురుగు పారుతుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయి ఆపరిశుభ్రత నెలకొని దోమల వ్యాప్తి అధికమవుతోంది . పారిశుద్ధ్యం గురించి పట్టించుకునే నాధుడు కరువు అవడంతో అపరిశుభ్రత నడుమ ప్రజలు సహవాసం చేస్తున్నారు. దోమల వ్యాప్తి నియంత్రణకు పాగింగ్ వంటి చర్యలు చేపట్టకపోవడంతో రాత్రి పూట కంటిమీద కునుకు కరువైందని ప్రజలు వాపోతున్నారు. దోమల వ్యాప్తి తో ఎక్కడ విష జ్వరాల బారిన పడిపోతామెమోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని పలు వీధుల్లోని మురుగు కాలువల్లో మురికి నీరు ముందుకు పోవడం లేదు. అక్కడ పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని వారాలు గడిచిన తొలగించక పోవడంతో అధికారుల పనితీరుపై

మిగతా 3లో

- ‘కియా’ కంపెనీ పక్కనున్న భూమిపై ‘పల్లె’ కన్ను
- **2019 లో రిజిస్ట్రేషన్ స్టాంప్ పేపర్స్ తీసుకున్నారు**
- **2018 లోనే ఫోర్జరీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ సృష్టించారు**




**ఆయన ఓ మాజీ మంత్రి. ఖాళీ భూములపై కన్నేయడం.. అక్రమ మార్గంలో వందల ఎకరాలు సొంతం చేసుకోవడం.. ఆయనకు ‘కాసుల’తో పెట్టిన విద్య. ఇలా ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఇప్పటిదాకా వందల ఎకరాలను తక్కువ ధరకే అమాయకుల నుంచి కొట్టేశారు. ఈమేరకు పలువురు బాధితులు ఆధారాలతో సహా ‘మేజర్ న్యూస్’తో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

(అనంతపురం, న్యూస్ నెట్వర్క్, మేజర్ న్యూస్)

**80 ఎకరాలు..**
**రూ.80 కోట్ల స్థలంపై ‘పల్లె’ కన్ను**

పెనుగొండ మండలం మునిమడుగు గ్రామ పరిధిలో... బెంగళూరు జాతీయ రహదారి పక్కన.. కియా కార్ల కంపెనీకి అనుకుని ఉన్న 250 ఎకరాలు గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కింద ఉంది. ఇందులో జి ఆదినారాయణ యాదవ్ (డైరెక్టర్) కు 32 శాతం, పల్లె రఘునాథ రెడ్డి కి 35 శాతం, మరో ఇద్దరు వ్యక్తులకు 32 శాతం ప్రకారం షేర్లు ఉన్నాయి. ఇందులో పల్లె రఘునాథ్ రెడ్డి 20 శాతం షేర్ అంటే 55 ఎకరాలు అమ్మేశాడు. ఆదినారాయణ యాదవ్ తనకున్న 82 ఎకరాలలో 60 ఎకరాలు అమ్మేశారు. మిగిలిన 22 ఎకరాలు ఉంది. అయితే ఆదినారాయణ యాదవ్ అమ్మిన షేర్ ను నిబంధనలకు విరుద్ధంగా ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి మొత్తం 80 ఎకరాలను కొట్టేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భారీ స్కెచ్ వేశాడు.

- **నా భూమి కాజేస్తూ నా పైనే అక్రమ కేసులు పెట్టించాడు**
- **అధికారులు న్యాయం చేయాలంటున్న బాధితుడు ఆదినారాయణ యాదవ్**
- **అడ్డంగా.. రికార్డెడ్ గా.. దొరికిపోయిన మాజీ మంత్రి పల్లె**
- **రూ.80 కోట్ల విలువైన నా భూమిని కొట్టేసేందుకు భారీ స్కెచ్**

03



### డిస్కవర్ అనంతపురం
# సేవలు ఎనలేనివి
### జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసుస్టేషన్‌లో అనంతపురం డిస్కవరీ వారి సహకారంతో పోలీసు సిబ్బంది కోసం హెల్మెట్ బ్యాంకు మరియు డీహైడ్రేషన్ బ్యాంకును గురువారం జిల్లా ఎస్పీపి.జగదీష్ ప్రారంభించారు. ఇందులో భాగంగా... స్థానిక మహిళా పోలీసు స్టేషన్లో సదరు పోలీసు స్టేషన్ మరియు త్రీటౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది కోసం 24 హెల్మెట్లు, సుమారు 300 సర్జికల్ క్యాప్స్ మరియు ఫ్రిడ్జి, కూల్ వాటర్, ఎలెక్ట్రోలైట్, గ్లూకోజ్ బాటిళ్లు వితరణగా అందజేసిన అనంతపురం డిస్కవరీ నిర్వాహకులు అనిల్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకులతో పాటు వేసవిని దృష్టిలో ఉంచుకుని ఫ్రిడ్జిలు, 15 నుండీ 18 వేల కూల్ వాటర్, ఎలెక్ట్రోలైట్, గ్లూకోజ్ బాటిళ్లు అందజేసేలా డిస్కవరీ అనంతపురం వారు

మిగతా 4లో

- ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి సామాన్లు అపహరణ
- గతంలోనే పలుమార్లు పోలీసులకు బాధిత కుటుంబం ఫిర్యాదు
- మరోసారి దౌర్జన్య దోపిడీకాండ వెలుగులోకి
- బాధిత కుటుంబానికి ప్రాణహాని, భారమంతా పోలీసులదే అంటున్న స్థానికులు



# పట్టపగలే.. రౌడీల దర్బార్!

అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్

అందులో భాగంగానే గురువారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి మరి ఇంటి లోని సామాన్లు అపహరించడమే కాకుండా అడ్డు వచ్చిన ఆ వృద్ధు లపై కూడా దాడికి తెగబడ్డారని స్థానిక పోలీసుల వద్ద బాధిత కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించిడంతో అసలు కథ వారి నోటి నుండే ఇలా వెలుగులోకి వచ్చింది..

**మాటు వేశారు.. నమ్మించారు.. ఏం జరిగిందో తెలుసుకునే లోపే మోసం చేశారు. ఆయన పేరు మీద ఉన్న ఆస్తిని సైతం మూడో కంటికి తెలియకుండా చక్కగా కాజేశారు. నాటి స్నేహితులే నేడు రౌడీ మూకల కంటే దారుణంగా దారిదోపిడి దారుల వలె పట్టపగలే ఆ ఇంటి తాళాలు పగలగొట్టి సామాన్లు అపహరించారు. అయితే ఇది ఆ రౌడీమూకలకు కొత్తేమి కాదట. గతంలోనే పలుమార్లు చంపేస్తామంటూ కూడా స్థానికులు చూస్తుండగా ఆ కుటుంబాన్ని బెదిరించినట్టు తెలిసింది.**

02



### ఇష్టంతో కష్టపడి చదివి
# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
**ఇంటర్ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, మేజర్ న్యూస్ : మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే తలంపుతో ఎన్నో వ్యవప్రయాసలకోర్చి మీ తల్లిదండ్రులు చదివిస్తున్నారని గుర్తెరిగి మీరు కూడా ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఇంటర్ వ్యిద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయభాస్కర్ అధ్యక్షతన గురువారం జరిగిన విద్యార్థినుల అభినందన సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తేజవంతమైన ఉపన్యాసంతో విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో వెయ్యి మార్కులకు గాను 970 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిన ఏ. తస్లీం కు రూ.10వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ప్రభుత్వ కళాశాలలో చదివే పేద విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఎక్కువ మంది ఉత్తీర్ణత చెంది తమ ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులతో పాటు కళాశాల అధాపక బృందం పాల్గొన్నారు.

## సరైన జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాల నుంచి పూర్తి రక్షణ

### ఉరవకొండలో నాల్గవ రోజు అగ్నిమాపక వారోత్సవాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనుకోకుండా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు సరైన మెళుకువలు, జాగ్రత్తల పై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉంటే వాటి నుంచి రక్షణ పొందేందుకు పూర్తి వేసలుబాటు ఉంటుందని అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య తెలిపారు. గురువారం స్థానిక శివరామిరెడ్డి కాలనీ సమీపంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థినులకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పై అంతస్తులో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి, స్పృహ తప్పి పడిపోయిన వాళ్లకి కృత్రిమ శ్వాస అందించడం గురించి వివరించారు. పై అంతస్తులో స్పృహ తప్పి పడిపోయిన వారిని తాడు సాయంతో కిందికి ఎలా తీసుకురావాలో ప్రదర్శన రూపంలో అవగాహన కల్పించారు. ఏప్రిల్ 20వ తేదీ వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నియంత్రించి, తమను తాము రక్షించుకునేందుకు ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పిస్తున్నట్లు ఫైర్ స్టేషన్ అధికారి భీమిలింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, గురుకులం బోధనా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ అధ్యక్షుడి ఎంపిక



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అద్యుక్షుడు గా సయ్యద్ షెక్షావలి ఎంపికైయినట్లు గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. గుత్తి పట్టణానికి చెందిన సయ్యద్ షెక్షావలి స్వచ్ఛంద సేవకుడు గాసయ్యద్ గుర్తించి న నేషనల్ ప్రసిడెంట్ హాజీ మహమ్మద్, ముజాహిద్, నేషనల్ చైర్మన్ షాయబ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైనా పట్టణ అద్యుక్షుడు సయ్యద్ షేక్షావలి మాట్లాడుతూ తన మీద నమ్మకం తో అద్యక్షుడు పదవి బాధ్యత లు అప్పగించినందకు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతు కృషి పట్టణ ప్రజలకు తోడ్పాటు ఇస్తామని పేర్కొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉన్నత అధి కారులు ఆదేశాల ప్రకారం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించాలి. ఏప్రిల్ 8 నుండి 22వ తేదీ వరకు 15 రోజులపాటు ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పులిచేర్ల 3 అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు మరియు ఐదు సంవత్సరాల ఒక పిల్లలందరూ తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అవగాహన, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పోషణ పట్ల అవగాహన కలిగి ఉండాలని మరియు ముఖ్యంగా గర్భవతులు బాలింతలు సరియైన పోషకాహారం తీసుకోవడం వల్ల రాబోయే తరాల్లో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని తీసుకురాగలుగుతామని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నటువంటి పిల్లల్ని సమాజానికి అందివ్వగలుగుతామని సిడిపిఓ తెలిపారు. ప్రతి ఒక్కరూ తాము తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్ ప్రోటీన్ విటమిన్ మరియు మినరల్స్ అన్నీ ఉండేలాగా సమతుల్ ఆహారాన్ని తీసుకునే విధంగా కమ్యూనిటీలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం హెచ్ పి ఆశ అంగన్వాడి వర్కర్ మరియు సూపర్వైజర్ గీతా పాల్గొన్నారు.

## దున్నపోతుల రాతిదూలం పోటీలను ప్రారంభించిన కాలువ భరత్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే పశువుల జాతర సందర్భంగా దున్నపోతుల రాతిదూలం లాగుడు పోటీలు ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు యువనాయకుడు కాలవ భరత్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతి కళ్యాణ్ దుర్గం దివాన్ వలి కుమారుడు ముజ్జు ఈ పోటీలలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజ్, బిటి రమేష్, షేక్ ముజ్జు అనిల్, మరియు కణేకల్లు మేజర్ పంచాయితీ ఈవో ప్రసాద్, నాగభూషణం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పోషకాహారం.. చిన్నారులకు బలవర్ధకం

### చిన్నారులకు అన్నప్రాసన గావించిన ఐసీడీఎస్ సూపర్ వైజర్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం చిన్నారులకు బలవర్ధకమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని గ్రామదట్ల అంగన్ వాడీ కేంద్రంలో గ్రామదట్ల రెండు టి.వీరాపురంలోని 3 ఆంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహార పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ ముఖ్యఅతిథిగా పాల్గొని బాలింతలు, గర్భవతులకు పోషణ్ పక్వాడా గురించి అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతోనే గర్భవతులకు రక్తహీనత దూరం అవుతుందని, పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారని ఆమె తెలిపారు. పౌష్టికాహార పక్షోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి ప్రారంభం అయ్యాయని, ఈనెల 22న ముగుస్తాయని ఆమె వెల్లడించారు. బాలికలకు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యం పెంపొంది అనారోగ్యంపాలు కాకుండా శక్తివంతంగా పెరుగుతారని తెలిపారు. ముఖ్యంగా 7 రకాల పోషకాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆమె వివరించారు. అలాగే వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామదట్ల అంగన్ వాడీ టీచర్లు వనజ, హనుమక్క, టి.వీరాపురం అంగన్ వాడీ టీచర్లు రాధ, హేమలత, సరస్వతి, ఆయాలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

**రాయదుర్గం పట్టణంలో :** పట్టణంలోని 19వ వార్డులో ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా చిన్నారులు, కిశోరబాలికలు, గర్భవతులు, చిన్నపిల్లల తల్లులకు సూపర్వైజర్ అంజినమ్మ ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్త విజేత, హెల్పర్ కొల్లమ్మ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా అధికారులందరూ ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ కు తప్పకుండా హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల ప్రజల అర్జీలను జిల్లా అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్. వి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం సాంఘిక , గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, అడిషనల్ ఎస్పీ డివి రమణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్డీవో కేశవ నాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డి డి రాధిక, వివిధ శాఖల జిల్లా అధికారులు ఎస్సీ ఎస్టీ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ జయంతి రామ్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయాలని కొంతమంది సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు కోరడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని నేడు స్పెషల్ గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఆగస్టు మాసంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల గ్రీవెన్స్ వచ్చిన అర్జీలు పరిష్కరించబడ్డాయన్నారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 238 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించే రోజున ప్రతి ఒక్క జిల్లా అధికారి తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. మీ వద్దకు వచ్చిన అర్జీలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. మహిళలు వికలాంగులు, గిరిజనులు మీ దగ్గరికి వచ్చే అర్జీదారు చాలా దూరం నుండి చాలా ఇబ్బందులు పడి మీ వద్దకు వస్తే వారు చెప్పే విషయాన్ని ఓపికతో విని పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా అధికారి వద్దకు వెళ్లిన సమస్య పరిష్కారం అవుతుందని అర్జీదారునికి భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామ చంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిఎం హెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి వినోద్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పిడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎస్డిఎస్పిడి నాగమణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తలకు తోడుగా ఉండే బాధ్యత నాదే..

### సోమలాపురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల వైకాపా పాలనలో అనేక ఇబ్బందులకి గురైన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకి నేను తోడుగా ఉంటానని సోమలాపురంలో గురువారం మండలస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో కమిటీలు నూతనంగా ఏర్పాటు చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా జర్నలిస్ట్ ఆవుల మనోహర్ ను గత వైకాపా పాలనలో అత్యంత హీనంగా తనపై దాడి చేసిన ఘటనను ఎమ్మెల్యే కాలవ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు తానున్నానంటూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి,మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, నాయకులు కల్యం తిప్పే స్వామి, దొడగట్ట రామాంజనేయులు, మా కాశి వెంకటేశులు, శ్రీరాములు, సోమలాపురం శంకర్, మాజీ ఎంపిటిసి భీమ్లింగా, నాగలాపు రం వెంకటేశులు, గోవిందు చెర్లోపల్లి మల్లీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే.. రౌడీల దర్బార్!

▸▸ మొదటి పేజీ తరువాయి

### అనంతనగరంలోని రుద్రంపేటలో ఈ సంఘటన చోటు చేసుకుంది.

బాధితురాలు లావణ్య తెలిపిన వివరాల మేరకు. ఆమె భర్త గుండ్లమడుగు రామకృష్ణ పేరు మీద ఉన్న మూడు సెంట్ల భూమి, అందులోని కోటి విలువైన ఇంటినీ కాజేయాలనే పన్నాగంతో భర్త మానసిక స్థితి సరిగా లేదని గుర్తించిన ఆ కొందరు నాగరాజు, సుధాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, చందులు ఆ కుటుంబానికి ఉన్న ఆ కొంచెం ఆస్తిని రాయించుకొని ఇప్పుడు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, దౌర్జన్యకాండలో భాగంగానే తరచూ ఇంటి పైకి వచ్చి బెదిరిస్తూ తమ కుటుంబ సభ్యులను గాయపరచడం కూడా జరిగిందని భాదిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఆ కుటుంబ సభ్యులు విలపించడం అక్కడున్న మీడియాను సైతం చలించేలా చేసింది. ఈ విషయంపై జిల్లా పోలీసు అధికారి చొరవ చూపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నవోదయ కాలనీ సర్వేపల్లి రాధాకృష్ణ నగర ప్రాథమిక పాఠశాలలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి 50వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సునీత, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ప్రసిల్లా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహాయ కార్యదర్శి చాందిని, సభ్యులు బోయ రాసి, దివ్య తేజ, మంజుల, ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది రఘువీర్, వాలంటీర్లు బాలాజీ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నం ...
# పట్టించుకోని అధికార యంత్రాంగం.

▸▸ మొదటి పేజీ తరువాయి

కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నింబగల్లు మీదుగా వెళ్లే ఉరవకొండ కనేకల్ ప్రధాన రహదారి పక్కనే కాలువల్లో ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు ముందుకు సాగని పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడక్కడ రోడ్లపై ఆగిన మురుగునీరు నదులను తలపిస్తున్నాయి. కొన్నిచోట్ల అవసరమైన కాలువ నిర్మాణాలు చేపట్టకపోవడంతో కాలనీల వెంబడి కంపు పేరుకుపోయి భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. మండలంలోని నింబగల్లు, మోపిడి, కోనాపురం, ఆమిద్యాల , ఇంద్రావతి, నేరమెట్ల గ్రామాల్లో పలు కాలనీలో రహదారుల వెంబడి వర్షపు నీరుతో పాటు మురుగునీరు చేరి అడుగు తీసి అడుగు వేయలేని దుర్భర పరిస్థితులు



నెలకొన్నాయి. గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్, డ్రై డే ఫ్రైడే లాంటి కార్యక్రమాలు తూ తూ మంత్రంగా చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని గ్రామస్తులు సైతం విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం గ్రామాల్లో పేరుకుపోయిన అపరిశుభ్రతను తొలగించి, దోమల వ్యాప్తిని నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు. **వివరణ ...** గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని మండల విస్తరణ అధికారిని వివరణ కోరగా మురికి కాలువల నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారయిందని, పారిశుద్ధ్య నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమంత్ (25) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసులు వివరాల మేరకు... అనంతపురం నగరం లోని అశోక్ నగర్ లో నివాసం ఉంటున్న శివప్రసాద్ కుమారుడు సుమంత్. హౌసింగ్బోర్డు కాలనీలో టీ కేఫ్ నిర్వహిస్తూ సుమంత్ జీవనం సాగించేవాడు. పని నిమిత్తం గుంతకల్లుకు వెళ్లి తిరిగి అనంతపురమునకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పామిడి అయ్యప్పస్వామి గుడి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి 44వ జాతీయ రహదారి వంతెనకు ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో సుమంత్ అక్కడిక క్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒక్కగానొక్క కుమారుడు మృతదేహంపై తండి శివప్రసాద్ పడి విలపిస్తున్న తీరు చూపరులను కంటతడిపెట్టించేసింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులపై తల్లిదండ్రులుగా మీకెంత ఉందో అంతకన్నా రెట్టింపుగా బాధ్యత మాది

**లిటిల్ ఏంజెల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనపరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు భారతి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బ్రెయిన్ చాలా చురుకుగా ఉంటుందని ప్రతి విషయాన్ని శ్రద్ధగా గమనించి అర్థం చేసుకున్నప్పుడే మనం ఉన్నత స్థానాలకు ఎదుగుతామని అన్నారు. తల్లిదండ్రులుగా మీకు మీ పిల్లల పైన ఎంత బాధ్యత ఉందో అంతకు రెట్టింపుగా మాకు బాధ్యత ఉందన్నారు. అబాకస్ పరీక్షల్లో మొదటి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# 80 ఎకరాలు.. రూ. 80 కోట్లు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### 2019లో రిజిస్ట్రేషన్ స్టాంప్ పేపర్లు..
### 2018లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తప్పుడు డాక్యుమెంట్లు..

ఇక్కడే అసలైన కథ మొదలైంది. అక్రమాలకు తనకున్న అతి తెలివినంతా పల్లె రఘునాథ్ రెడ్డి ఉపయోగించినట్లు స్పష్టమవుతోంది.

2019లో రిజిస్ట్రేషన్ స్టాంప్ పేపర్స్ తీసుకున్నారు. అయితే ఈ భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2018లోనే పూర్తి చేసినట్లు తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించారు. ఇందులో సంతకాలు కూడా ఫోర్జరీ చేయడం గమనార్హం. 11-4-2018న ఈ భూమికి సంబంధించి సేల్ అగ్రిమెంట్ జరిగింది. స్టాంపు నంబర్లు ఏకే 436896, సివిఎల్ 1764668, ఏకే 436894, ఏకే 436893, ఏకే 436892, సివిఎల్ 176470 కొనుగోలు చేసినట్లు పక్కా ఆధారాలు "మేజర్ న్యూస్" చేతికి చిక్కాయి. ఇదిలా ఉండగా బాధితుడు ఆదినారాయణ యాదవ్ తన భూమిని అడ్డంగా కాజేసేందుకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కుట్ర పన్నాడని 'మేజర్ న్యూస్' తో ఆవేదన వ్యక్తం చేశారు.

ఇందుకు సంబంధించి ఆధారాలతో తనకు న్యాయం చేయాలని బాధితుడు ఆదినారాయణ యాదవ్ ముదిగుబ్బ (4/20), కియా(3/20) పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. అయితే ప్రస్తుతం పోలీసులను మేనేజ్ చేస్తూ పల్లె రఘునాథ్ రెడ్డి పోలీసు శాఖ చార్జిషీట్ దాఖలు చేయకుండా డబ్బులు వెదజల్లి సంబంధిత అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు బాధితుడు ఆరోపించాడు.



### పల్లె రఘునాథరెడ్డి నా భూమిని కాజేయాలని చూస్తున్నాడు

**- ఆదినారాయణ యాదవ్**

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి తనకు న్యాయం చేయాలని, తన భూమి తనకు దక్కేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆదినారాయణ యాదవ్ కోరుతున్నారు.

ఇందులో ప్రధానంగా వైయస్సార్ ప్రభుత్వ హయాంలో వైసిపికి చెందిన నిఖిల్ నాథ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డితో లోపాయి గారి ఒప్పందం కుదుర్చుకొని పల్లె రఘునాథ్ రెడ్డి ఈ తతంగాన్ని నడిపినట్లు విశ్వసనీయ సమాచారం. 2019లో రిజిస్ట్రేషన్ స్టాంప్ స్టాంప్స్ పేపర్లు కొనుగోలు చేసి, 2018 లోనే రిజిస్ట్రేషన్ అయినట్లు డాక్యుమెంట్లు సృష్టించడం వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. కోట్లాది రూపాయల తన వాటా విలువైన భూమిని కాజేయాలనే కుట్రతోనే పల్లె రఘునాథ్ రెడ్డి ఈ వ్యవహారాన్ని నడిపారని, పైగా తనపైనే అక్రమ కేసులు పెట్టించారని ఆదినారాయణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ...పల్లె తమ అనుచరులతో పోస్టులు పెట్టించారని వాపోయాడు.

## అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో వివిధ వార్డుల్లో సొంత గృహాలు లేని నిరుపేదలు అనేకమంది నివసిస్తున్నారని, వీరందరూ చిన్నచిన్న కూలి పనులు చేసుకుని బతుకుతున్న నిరుపేదలు మీరు రోజు కూలి పనులు చేసుకుని వచ్చిన ఆదాయంలో ఎక్కువ భాగం ఇంటి అద్దె చెల్లించడానికి, పిల్లలు చదువులకు ఖర్చు కావడం జరుగుతున్నది. దీనివలన వీరి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. వీరందరికీ ఇందిరమ్మ పథకం, జగనన్న హౌసింగ్ స్కీం ద్వారా కూడా ఇళ్ల పట్టాలు, పక్కా గృహాలు మంజూరు కాలేదు. అర్హులైన నిరుపేదలందరికీ పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ఇవ్వడం జరిగినది. కావున ప్రభుత్వం వెంటనే అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అనంతపురం తహసిల్దార్ కార్యాలయం ముందర ధర్నా చేయడం జరిగినది. ఈ ధర్నాను ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు అవుతున్న ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రం అప్పుల్లో ఉందని వెంటనే సంక్షేమ పథకాలను అమలు పరచకుండా రాజధాని, పోలవరం నిర్మాణం ఇవి తప్ప రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం ప్రకటించిన ఇండ్ల పట్టాలు పక్కా గృహాలు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగినది. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రి స్వామి, సురేష్, కమిటీ సభ్యులు దావీద్ నాగరాజు, సాంబ, తిరుపాల్, లింగమయ్య, నాగిరెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొనడం జరిగినది.

## రైలు కింద పడి బిటెక్ మైనార్టీ విద్యార్థి ఆత్మహత్య



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామ నివాసి అయిన జాఫర్ వలి, అతని ఏకైక కుమారుడు జావేద్ మైనార్టీ విద్యార్థి గుంతకల్ సమీపంలోని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం, ఈ ఘటన గుంతకల్,మండలంతిమ్మనచర్ల గ్రామ సమీపం లోని రైల్వే స్టేషన్ వద్ద ఈ సంఘటన జరిగిందని,స్థానికులు గుంతకల్లు రైల్వే పోలీసులకు జరిగిన సంఘటన సమాచారం అందించడంతో ఘటన స్థలాన్నిరైల్వేపోలీసులుపరిశీలించి, కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు, ఈ ఆత్మహత్యకు కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిసింది, కూడేరు కు చెందిన జావేద్ మైనార్టీ విద్యార్థి అమ్మమ్మ వాళ్ళ ఊరు గుంతకల్ లో ఉంటూ చదువుకునేవాడు. గుత్తి గేట్స్ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతూ ఉన్నాడు. మొన్న జరిగిన కూడేరు శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరుణాలలో కూడేరు కు వచ్చి అందరితో కలిసి సరదాగా తిరిగాడని. ఇలాఎందుకు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు తెలియడం లేదని మృతిని తల్లిదండ్రులు బంధువులుకన్నీటి పర్వతమయ్యారు.

## సీజనల్ వ్యాధులపై విస్తృత అవగాహన



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రజలు తమ నివాసాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేదంటే దోమల వ్యాప్తి తో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడతారని ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, మండల విస్తరణ అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. గురువారం వజ్రకరూరు మండల కేంద్రంలో ఆర్ ఐ ఎస్ నయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలని గుర్తు చేశారు. సాయంత్రం ఐదు గంటల నుంచి వజ్రకరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సిబ్బందిని ఆరు బృందాలుగా విభజించి, ఒక్కో బృందంలో నలుగురు సభ్యులు చొప్పున ఫైలేరియా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి పి గురు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్వైజర్లు బి నాగ శంకర్, ఎం సుశీల, ఎం ఎల్ హెచ్ పి భారతి, నిర్మల, ల్యాబ్ టెక్నీషియన్ వై. లలిత, ఏఎన్ఎం లు సుకన్య, మౌనిక, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ లు రమేష్, బాబావలి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు నారాయణస్వామి, సి. ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ప్ల కార్డులను ప్రదర్శించారు.



1/2019 సర్కులర్ అమలు చేయాలని, అక్రమ సస్పెన్షన్లు, రిమూవ్ వాల్స్ ఆపాలని డిమాండ్ చేశారు. 114 జీవో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సులు 150 నుంచి 400 వరకు చెల్లింపులు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా వేతనాలు చెల్లించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడి కేటాయించాలని, డిప్యూటేషను కొనసాగించాలని, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈ ఓ ఎల్ మంజూరు చేయాలని కోరారు. పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీ అమలు చేయాలని, ఆఫీస్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## డిస్కవర్ అనంతపురం
# సేవలు ఎనలేనివి

▸▸ మొదటి పేజీ తరువాయి

ముందుకు రావడం ముదావహమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమని ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించే పోలీసులు ప్రజల్లో అవగాహన తెస్తున్నారని... పోలీసులు చేస్తున్న కృషికి స్వచ్చంధ సంస్థలు గుర్తించి వితరణగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. పోలీసు సిబ్బంది వివిధ విధుల నిమిత్తం పోలీసు స్టేషన్ నుండీ బయటికెళ్లేటప్పుడు ఈ హెల్మెట్లను ధరించడం కోసం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈ బ్యాంకులను ఏర్పాటు చేయడమైందన్నారు. అదేవిధంగా వేసవిలో పోలీసు సిబ్బంది డీహైడ్రేషన్ కు గురి కాకుండా చల్లని నీరు తాగడం మరియు గ్లూకోజ్, లెమన్ జ్యూస్ సేవించేందుకు ఫ్రిడ్జి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్కవరీ అనంతపురం నిర్వాహకులు అనిల్ కుమార్, డీఎస్పీలు మహబూబ్ బాషా, శ్రీనివాసరావు, సి.ఐ లు శాంతిలాల్, వెంకటేశులు, పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర, దత్తాత్రేయ స్వామి
# నూతన విగ్రహ ప్రతిష్ట..

**కార్యనిర్వాహకులు షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మన్ భారతి..**



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సద్గురు శ్రీ షిరిడి సాయిబాబా స్వామి వారిని ప్రతిష్ట చేసి 12 సంవత్సరాల సందర్భంగా దేవాలయం అంతయు నూతన రంగులతో ఆలయం కొత్త రూప రేకులతో దిద్దుకుంది గురువారం విశిష్టమైన దినం కావడంతో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ భారతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయం ప్రధాన ద్వారం దగ్గర శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ దత్తాత్రేయ స్వామిని ప్రాణ ప్రతిష్టాపనను వేద పండితులు బ్రాహ్మణులు, పురోహితుల సమక్షంలో ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగా వైభవంగా శుభ కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం నిర్మాణం 12 సంవత్సరాలు పూర్తిచేసుకొని 13 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా బుధవారం శ్రీషిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ భారతి గురుపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ విఘ్నేశ్వరు, దత్తాత్రేయ స్వాముల వారిని ప్రతిష్టాపన చేసి భక్తిశ్రద్ధలతో ఓం సాయిరాం సాయిరాం అంటూ ఆలయ ప్రాంగణం మారి మోగినది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు, భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## మా న్యాయమైన డిమాండ్లను.. తక్షణమే పరిష్కరించాలి

**కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో గత ఆరేళ్ల కాలంగా విధులు నిర్వర్తిస్తున్న తమ న్యాయమైన డిమాండ్లకు తక్షణ పరిష్కారం చూపాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం ఆరోగ్య కేంద్రం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం నాన్చుడు ధోరణి ప్రదర్శించడం తగదని నిరసన వ్యక్తం చేశారు. పెండింగులో ఉన్న అపరిష్కృత డిమాండ్లను పరిష్కరించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు న్యాయం చేయాలని కోరారు. తమ ఉద్యోగాలను రేగులైజేషన్ చేయాలని, 23 శాతం వేతన సవరణ అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అన్యువల్ ఇంక్రిమెంట్, అద్దె బకాయిలు, పెండింగ్ లో ఉన్న ప్రోత్సాహకాలు చెల్లించాలని తెలిపారు. బదిలీలతో పాటు టిఏ, డిఏ లు అమలు చేసి మమ్మల్ని ఆదుకోవాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అందరూ చూస్తుండగా..
## 'కొట్టేశాడు' పంచాయతీ కార్యదర్శిపై
# ఓ టిడిపి నేత దాడి

**బుజ్జగింపులతో సద్దుమణిగించిన ఓ మండల అధికారి**

**ఆలస్యంగా వెలుగులోకి సంఘటన**

**ఇది చెన్నంపల్లి గ్రామంలో జరిగిన ఘటన**

**సింగనమల, మేజర్ న్యూస్ :** ప్రజలంటే చిన్నచూపు, అధికారులంటే గౌరవం లేదు. ఆయన అహం, ఆవేశం అధికార పార్టీ గొడ్డలి పెట్టగా మారింది. ఆ ప్రాంతంలోని ఏ కిందిస్థాయి ఉద్యోగిని అడిగిన ఈ నేత వ్యవహార శైలి తిట్ల పురాణ బాగోతలను ఇట్టే చెప్పేస్తారని వినికిడి. ఎవరా నేత అని మేజర్ న్యూస్ ఆరా తీయగా బుక్కరాయసముద్రం చిన్నంపల్లి గ్రామం ఆ టిడిపి నేత స్వస్థలం అని తెలిసింది. తాను ఏమి చెబితే అదే అది మంచినా చెడ్డనా అన్న భావన లేకుండా ఆ ప్రాంతం అధికారులు చేసుకొని వెళ్లాలట ఏంటిది అన్నా అని ఎవరైనా ప్రశ్నిస్తే వారికి అక్కడ భరత పూజే నట. అలాంటి సంఘటనే ఆ చెన్నంపల్లి గ్రామంలో చోటుచేసుకుందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అది కూడా ఒక బోరు విషయంలో ఆ ప్రాంతపు పంచాయతీ కార్యదర్శిని ఆ టిడిపి నేత చొక్కా పట్టుకొని మరీ అందరి ముందు అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా కొట్టేంత పని చేశాడట. మేజర్ న్యూస్ ఆరా తీసిన వివరాల్లో కూడా ఆ ప్రాంతపు ఆ టిడీపీ నేత వ్యవహార శైలి మొదటి నుండి అంతేనని, ప్రజలకు ప్రభుత్వం సేవలు అందించే ఏ ఉద్యోగి నైనా సరే చిన్నచూపు భావంతో చూస్తాడని, ఆయనకు నచ్చకుంటే మాత్రం కొట్టేస్తాడని కూడా తెలిసింది. ఆయన విషయాలను ఏ పాత్రికేయుడైన బయటకు పెడితే వారిని సైతం అంతు చూస్తానంటూ బెదిరించడంలో కూడా ఈ నేత దిట్టా అని సమాచారం. మరి ఈ నేత వ్యవహారాలు సింగనమల నియోజకవర్గం ముఖ్య నేతకు తెలుసో తెలియదో మరి మేజర్ న్యూస్ మాత్రం ఆయన గురించి ఆరా తీస్తుండగా పలు విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఆ వివరాలు అన్నింటిని ఒక్కొక్కటిగా అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ వెలుగులోకి తెస్తుందని తెలియజేస్తున్నాము.

## గ్రామీణ అభివృద్ధికి
# సహకరించండి..

**గ్రాంట్ల పరిధిని పెంచండి...**

**స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు సహకరించాలి...**

**16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అరవింద్ కు జనసేన వినతి...**

**పలు అంశాలను చైర్మన్ కు క్షుణ్ణంగా వివరించిన టిసి వరుణ్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే గ్రామీణ అభివృద్ధికి గ్రాంట్ ల పరిధిని పెంచి స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు సహకరించాలని అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, తిరుపతి కార్పొరేటర్ ఎస్కె బాబు, రైల్వే కోడూరు సర్పంచ్ కారుమంచి సంయుక్త కోరారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ లో నిర్వహించిన 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో టి సి వరుణ్, తిరుపతి కార్పొరేటర్ ఎస్.కె బాబు రైల్వే కోడూరు సర్పంచ్ సంయుక్త లతో కలిసి ఆయన కమిషన్ అరవింద్ కు జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు దీర్ఘకాల నిబద్ధతను ప్రదర్శిస్తూ 1959లో చట్టం ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను స్థాపించిన భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానం కలిగి ఉందన్నారు. 1992 నాటి 73వ రాజ్యాంగ సవరణ గ్రామీణ స్థానిక సంస్థలను ప్రభుత్వం యొక్క మూడవ శ్రేణిగా గుర్తించిందని, మూడు దశాబ్దాల రాజ్యాంగ గుర్తింపు ఉన్నప్పటికీ గ్రామీణ స్థానిక సంస్థలు తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించడంలో గణనీయమైన వనరుల పరిమితులను ఎదుర్కొంటూనే ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో రూరల్ లోకల్ బాడీస్ ఎదుర్కొంటున్న సవాళ్లను 16వ ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లా పరిషత్ లు 2026 నాటికి 26 కు విస్తరిస్తాయని, 660 మండల ప్రజా పరిషత్తులు ఇంటర్మీడియట్ స్థాయిలో ఉన్నాయని, 13,371 గ్రామపంచాయతీలు గ్రామస్థాయిలో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం, పశు పోషణ, గ్రామీణ అభివృద్ధి, తాగునీరు, విద్య సాంఘిక సంక్షేమంతో సహా రాజ్యాంగంలోని షెడ్యూల్ 11 లో జాబితా చేయబడిన 10 కీలక విషయాల కోసం పిఆర్ఐలకు అధికారాలను అప్పగిం చిందన్నారు. కావున 16వ ఆర్థిక సంఘం పలు విన్నపాలు చేసినట్లు తెలిపారు. **గ్రాంట్ల పరిమాణాన్ని పెంచండి :** పరోక్ష పన్నులను అధిగమించి ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ రాబడులు మరింత ఊపందుకోవడంతో ఈ పన్నులు మరింతగా పెరుగుతున్నందున, కేంద్ర పన్నుల విభజించదగిన పూల్లో 6%కి సమానమైన గ్రాంట్లను స్థానిక సంస్థలకు సిఫార్సు చేయాలని 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. రూ.88,000 కోట్లు కోరిన నిధులు ఆంధ్రప్రదేశ్ జనాభాలో 71% ఉన్న గ్రామీణ పౌరులకు అవసరమైన సేవలను అందించడంలో మరియు కీలకమైన మౌలిక సదుపాయాలను నిర్వహించడంలో గ్రామీణ స్థానిక సంస్థలు తమ తప్పనిసరి బాధ్యతలను నిర్వర్తించగలుగు తాంయి. తగిన వనరులతో గ్రామీణ స్థానిక సంస్థలకు సాధికారత కల్పించడం కేవలం రాజ్యాంగపరమైన బాధ్యత మాత్రమే కాదని, గ్రామీణ భారతదేశంలో సమ్మిళిత మరియు స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి అవసరమైన వ్యూహమని గుర్తించాలని మేము కమిషన్ని కోరుతున్నాము. సిఫార్సు చేసిన గ్రాంట్ల పెరుగుదల గ్రామీణ స్థానిక సంస్థలు నాణ్యమైన ప్రాథమిక సేవలను అందించడానికి, క్లిష్టమైన మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి వారి రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చడానికి వీలు కల్పిస్తుందన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి అవసరమైన సహకారం అందించాలని.. అర్బన్ లోకల్ బాడీల అభివృద్ధికి కృషి చేయాలని జనసేన పార్టీ తరపున టిసి వరుణ్ 16వ ఆర్థిక సంఘం కమిషన్ చైర్మన్ అరవింద్ కు విజ్ఞప్తి చేశారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి



**గుత్తి, మేజర్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని హిందూ అనుసందాన సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ అనుసందాన సంస్థల ప్రతినిధులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు తిమ్మారెడ్డి, బిజేపి విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మరకల రమణ, అకుల శ్రీనివాసులు, నగర ఉత్సవ కమిటీ కార్యదర్శి నాగయ్య రాయల్, బీ సి వెంకప్ప మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లో హిందూలపై జరిగిన దాడులను వారు ఖండిస్తూ ఈ నేల 22వ తేది మంగళవారం నిరశన ర్యాలీ చేపడుతున్నట్లు వారు తెలిపారు. నిర్వహించే ర్యాలీ కు హిందూ బందువులం తరలివచ్చి హిందూ ఐక్యతను చాటిచూపాలన్నారు. అంతేకాకుండా హిందూవులపై దాడులు జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ స్పదించకపోవడం అవమానకరంగా వుందన్నారు. హిందూవులు అనేది ఒక మతం కాదు ఒక మానవత్వం అన్నారు ప్రపంచ శాంతియుత కొరుకునే మానవ జీవనం కొరుకునే మానవత్వం ఒక హిందూ దర్మమతం శాంతి మతం అని మరొక్కసారి గుర్తు చేశారు. హిందువులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేవలం ఒక హిందూ మతానికి ఒకటే కాదు ఇతర అన్ని మతస్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంత్తేన ఉందన్నారు. సర్వోజన సుఖినోభవంతు అని కోరుకునేది ఒక హిందూ మతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ రవి, ప్రభాకర్ నాయుడు, ఆర్ యస్ యస్ మురళి, పిల్లెల్లి కృష్ణయ్య, వీరోజీరావు బాలకృష్ణ, నూర్ బాషా, లక్ష్మయ్యతో తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పరిశుద్ధ జలాలు అందించాలన్న లక్ష్యంతోనే తాగునీటి ప్లాంట్ ఏర్పాటు

### – వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యం బాగుండాలని, గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా పరిశుద్య జలాలు అందించాలన్న ఉద్దేశ్యంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ఉచితంగా తాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో లక్షలు వెచ్చించి డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఉచిత పరిశుద్య జలాల తాగునీటి పతకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగానే గ్రామంలోని మహిళలకు వాటర్ ప్లాంట్ ద్వారా నీటిని పట్టించి అందజేశారు. డాక్టర్ బత్తల హరిప్రసాద్ మాట్లాడుతూ మా తాత, అవ్వ బత్తల గంగన్న,బత్తల గంగులమ్మల జ్ఞాపకార్థం.. కుమ్మరవాండ్లపల్లి పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలకు పరిశుద్య జలాలను అందించాలన్న ఏకైక లక్ష్యంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాటర్ ప్లాంట్‌ను నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తల పెద్ద వెంకటరమణ, వైసీపీ నాయకులు మణికంఠ నాయక్, వైస్ ఎంపీపీ ఆదినారాయణనాయక్, యేసు, కౌన్సిలర్ షబ్బీర్, బాబా, జాకీర్, నజీర్, నాయుడు, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన డిడి



నంబలపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ( డిడి) నిర్మల జ్యోతి గురువారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా హాస్టల్లోని వంటగదిని, ఆహార పదార్థాలు తనిఖీ చేశారు. అనంతరం మెనూ ప్రకారం ఆహార పదార్థాన్ని అందిస్తు న్నారా? అని విద్యార్థు లను అడిగి తెలుసుకు న్నారు. వసతి గృహంలో వివిధ రకాల సౌకర్యాల పట్ల విద్యార్థులతో మాటా ్లడారు. 4- 9వ తరగతి వరకు 32 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు హాజర య్యారు. అనంతరం డి డి నిర్మల జ్యోతి విలేకరుల తో మాట్లాడుతూ జిల్లా మొత్తం 57 మంది వార్డెన్లకు గాను 28 నుండి వార్డెన్లు మాత్ర మే ఉన్నారు. 29 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కదిరి డివిజన్లో 15 మంది వార్డులకు గాను ఐదు మంది వార్డెన్లు మాత్రమే ఉన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రామాంజ నేయులు, ఇబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ విజయం

### – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ విజయం సాధ్యమైందని ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాదులో మందకృష్ణను ఆయన నివాసంలో బండారు శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి గౌతమ బుద్ధుని ప్రతిమను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ లో ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామనీ, చంద్రబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో గంజాయి వినియోగదారులను గుర్తిద్దాం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సమన్వ యంతో పని చేసి జిల్లాలో గంజాయి వినియో గించే కంజ్యూమర్స్ ను గుర్తిద్దా మని అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. పోలీస్, ఎక్సైజ్, జిల్లా ఈగల్ సెల్, విద్యాశాఖ, గ్రామ వార్డు సెక్రెటరీ, తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి గంజాయి, తదితర మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన కంజ్యూమర్స్ కోసం డోర్ టు డోర్ సర్వే చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం.. మాదక ద్రవ్యాల సమాచారం సేకరించడానికి తయారు చేసిన 1972 టోల్ ఫ్రీ నంబర్ ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ, జిల్లా జైలు, డ్రగ్స్, ఎక్సైజ్ , తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సి.ఐ లు హరినాథ్, వెంకటేష్ నాయక్, జయపాల్ రెడ్డి, జిల్లా ఈగల్ సెల్ ఆర్ ఎస్ ఐ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం

### – డి.ఎస్.పి కెవి మహేష్

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణ, గ్రామీణ, ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు,సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే తప్పనిసరిగా ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం తోనే శాంతిభద్రతలు పరిరక్షించడా నికి అవకాశం ఉందని హిందూపురం డి.ఎస్.పి కె వి మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేశారు. రూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు పల్లెనిద్ర కార్యక్రమంలో ఎస్సై మునీర్ అహ్మద్, గ్రామస్తులు, ప్రధానంగా మహిళలు విరివిగా పాల్గొన్న కార్యక్రమంలో డి.ఎస్.పి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తమ పనులు తాము చేసుకుంటూ తమ పిల్లలను బాగా విద్యావంతులను చేస్తూ సజావుగా సంసార జీవనం సాగిస్తూ ప్రశాంతంగా ఉండాలని కోరారు. గ్రామంలో ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా కుల మతాలకు అతీతంగా ఐకమత్యంగా ఉండాలని డీఎస్పీ తెలిపారు. ప్రధానంగా మట్కా ,పేకాట, ఆన్లైన్ బెట్టింగులు, సైబర్ నేరగాళ్లు, దొంగతనాలు తదితర జూదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి వాటి పట్ల



ఎప్పటికప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సోషల్ మీడియాలో రాత పూర్వకంగా గాని, వీడియో ద్వారా గాని, ఏ వ్యక్తిని, ఏ మతాన్ని, ఏ కులాన్ని హింసించిన, అవహేళన చేసిన, అవమాన పరిచిన అలాంటి వాటి పట్ల తక్షణం పోలీసుల దృష్టికి తీసుకురావాలని తద్వారా తక్షణం పోలీసులు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలోనే నిద్రించి గ్రామీణ ప్రాంతాల జీవన స్థితి గతుల గూర్చి తెలుసుకున్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### – మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మంత్రి సవితమ్మ



పెనుకొండ మేజర్ న్యూస్: మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని పెనుకొండ పట్టణములో వివేకానంద జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరసన




చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం ఆస్పత్రి ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ లోని ఆయుష్మన్ ఆరోగ్యమందిరాలలో సిహెచ్వోలుగా పని చేస్తున్న గత 2 సంవ త్సరాలుగా జీతా భత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సంబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా పి హెచ్ సి పరిధిలో శాంతియుత నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాల సకాలంలో అందజేయాలని , ఈపీఎఫ్ ను పునరుద్ధరించాలని , నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను అందించాలని , హెచ్‌ఆర్, ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్ పాలసీలను అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## అద్దె దుకాణాల కోసం షెడ్యూల్ కులాల నుండి అర్జీల స్వీకరణ

### – జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని తాడిపత్రి రోడ్డు ఓవర్ హెడ్ ట్యాంక్ సమీపంలో ఉన్న నగరపాలక సంస్థ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న రెండు వ్యాపార (8,18) దుకాణాలను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్ కులాల ప్రజలకు అద్దెకు ఇవ్వబడునని, ఇందుకోసం జిల్లాలోని షెడ్యూల్ కులంలోని అర్హులైన అభ్యర్థులు ఈనెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న షెడ్యూల్ కులాల ప్రజలు ఆధార్ కార్డు, కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, విద్యా అర్హతలతో సంబంధించిన పత్రాలతో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఈడి రాధిక తెలియజేశారు.

## ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఫ్రిజ్ ఏర్పాటు

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంలో ఏండలు భగ భగమంటున్నాయి. మండల వ్యాప్తంగా ప్రజలు ప్రయాణం చేయడానికి నార్పల ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ కు వస్తుంటారు. అక్కడ కనీసం నిలబడాలన్న కష్టతరమే అటువంటి పరిస్థితులలో తాగడానికి నీరు దొరికితే ఏంత ఆనంద పడతామో మనమందరికి తెలుసు.అటువంటి పరిస్థితిని గమనించిన శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి గుర్తించి నార్పల మండల ప్రజలు , ప్రయాణికుల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో నార్పల బస్టాండ్ నందు చల్లని త్రాగునీటి ఫ్రిజ్ ని ఏర్పాటు చేయడం జరిగింది.వేసవిలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించి వారి దాహర్థి తీర్చడం కోసం ఈ ఫ్రిజ్ ని ఎర్పాటు చేసినట్లు తెలియజేశారు. ముందుగా వేద పండితుల చేత పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ గౌరవధ్యక్షులు మెల్లంపూటి సూర్యప్రకాష్ త్రాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 15 సంవత్సరాలుగా విద్య, వైద్యం, ఆహారం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, రంగాపురం సర్పంచ్ కుళ్లాయప్ప, సామాజిక సేవకులు లగినేని నాగరాజు, బాబా ఫకృద్దీన్, వెంకటనారాయణ, బలిజ సంఘం అధ్యక్షులు ఇండ్ల రంగనాథ్, శివప్రసాద్, నాగరాజు, పెద్దన్న, బాబావలి, సూరి, షబ్బీర్, రమేష్, దిలీప్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.



# మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్

-10 లక్షల విలువైన 11 వాహనాలు రికవరీ






**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న మోటార్ సైకిళ్ల దొంగతనాలపై జిల్లా ఎస్పీ శ్రీమతి రత్న ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ మరియు ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్ పర్యవేక్షణలో బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ మరియు వారి సిబ్బందికి లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం బత్తలపల్లిలోని మెయిన్ హైవే వై జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా దొంగలు పట్టుబడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రెండు మోటార్ సైకిళ్లపై వస్తున్న ఆరుగురు యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు బత్తలపల్లి, ధర్మవరం, అనంతపురం టౌన్ పరిధిలో మొత్తం 11 మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వారి వద్ద నుండి సుమారు రూ. 10 లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులు అనంతపురం టౌన్‌కు చెందిన ప్రణయ్ (19), దనుష్ (19), సిద్ది వినయ్ (19) మరియు ముగ్గురు జువైనల్స్ అని పోలీసులు తెలిపారు. ఈ ముఠాపై మొత్తం 10 కేసులు నమోదయ్యాయి. వీటిలో బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌లో రెండు, ధర్మవరం టౌన్ పోలీస్ స్టేషన్‌లో మూడు మరియు అనంతపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు ఉన్నాయి. ఈ కేసును ఛేదించిన ధర్మవరం డీఎస్పీ హేమంత్, సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్, మరియు బత్తలపల్లి సిబ్బంది గంగాధర్, నల్లప్ప, పిసిలు గోపాల్, ఆంజనేయులు, అనిల్, లింగయ్య, జనార్దన్, సుదర్శన్ నాయుడు, సుధాకర్ నాయుడులను జిల్లా ఎస్పీ రత్న అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, పట్టుబడిన యువకులు చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని వారు సూచించారు.

## బిజెపిలోకి పలువురు చేరిక

-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన హరీష్ బాబు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు ఎం.ధనుంజయ, ఎం.నరేష్ మరియు నడిమిగడ్డ పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్, బాల సూర్యనారాయణ, ఆదినారాయణ, హరి, అంకె నారాయణ, రామాంజి వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు, అంబటి సతీష్ మరియు రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ అభివృద్ధిని చూసి, అందులో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో బీసీ సామాజిక వర్గ నాయకులు బీజేపీలో చేరారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి, అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది, ప్రజల కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి బీజేపీలో గౌరవస్థానం ఉంటుంది" అని అన్నారు. మరియు రానున్న రోజుల్లో మరింత మంది బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని కూడా హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మవరం రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, అంబటి సతీష్, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఏకిల లక్ష్మీనారాయణ, నేలకోట రాము, జూటూర్ వెంకటేష్, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, పోతుకుంట రాజు, గొట్లూర్ అనిల్, ఓం ప్రకాష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలలో ఇంటర్ పరీక్ష ఫలితాలపై సమీక్ష సమావేశం

వచ్చే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి పి దేవరాజు



**బుక్కపట్నం మేజర్ న్యూస్** (శ్రీ సత్య సాయి జిల్లా) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ 2024 - 25 విద్యా సంవత్సరము గాను ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత ఫలితాల గురించి అదనపు పథక సమన్వయ అధికారి దేవరాజు ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పి దేవరాజు అదనపు పథక సమన్వయకర్త మాట్లాడుతూ కేజీబీవీ లో చదువుతున్న ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం పెట్టాలని, శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న 30 కస్తూరిబా గాంధీ పాఠశాలలో 12 కేజీబీవీ పాఠశాలలో100 శాతం ఇంటర్ విద్యార్థుల ఫలితాలు సాధించారని మిగిలిన కేజీబీవీ పాఠశాలలో కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని కేజీబీవీ లలో మంచి విద్యను అందించి పిల్లలకు మంచి మార్కులు వచ్చేలా కృషి చేయాలని ప్రిన్సిపాల్ కి ఆదేశించారు ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా కేజీబీవీ ప్రిన్సిపాల్ ,తదితర అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆర్పీలు -డీఆర్డీఏకు మెప్మా ఆర్పీలు

**పామిడి, మేజర్ న్యూస్:** మెప్మా నుంచి ఆర్పీలను డీఆర్డీఏ వెలుగుకు బదలాయించడపై గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఆర్పీలు ఘనంగా సత్కరిం చారు. గుంతకల్లులో ఎమ్మెల్యే స్వగృహంలో గురువారం టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలహారం వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైఎస్సీపీ ప్రభుత్వం పామిడి నగర పంచాయతీని గ్రామ పంచాయ తీగా మార్చడంతో మెప్మాలోని ఆర్పీలకు సంవత్సరం పాటు వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల రుణాల మంజూరులోనూ తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. ఆర్పీల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం డీఆర్డీఏ అధికారులతో సంప్రదించి త్వరితగతిన డీఆర్డీఏ వెలుగుకు ఆర్పీలను బదలాయించడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీ పై డ్రిప్ స్ప్రింక్లర్లు అందజేత



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అతి తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించడానికి రైతులకు సబ్సిడీ పై డ్రిప్ స్ప్రిన్లర్లు 90%సబ్సిడీ పై అందచేసే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ డైరెక్టర్ సుదర్శన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు ఎకరాల వరకు 90% సబ్సిడీతో అదే విధంగా 10 ఎకరాలు పైగా ఉన్న రైతులకు 2024- 25 మన సత్యసాయి జిల్లాలో 12,44 హెక్టార్లతో రైతులకు సౌకర్యం కల్పించడం జరిగింది. అందులో భాగంగానే గోరంట్ల పట్టనానికి చెందిన షేక్ అజమతుల్లా అనే రైతుకు 90% సబ్సిడీతో మంజూరు చేసిన పరికరాలను ఆయన తోపాటు పరిశీలించడం జరిగింది. అందులో కంపెనీ ప్రతినిధి నాగరాజు రైతుల తోటను సందర్శించడం జరిగింది. డ్రిప్పు సిగ్నెట్ కంపెనీ ద్వారా సరఫరా చేసారని మన జిల్లాలోని సన్న చిన్న రైతులు పెద్ద రైతులు డ్రిప్పులను ఉపయోగించుకొని అభివృద్ధి కావలసిందిగా వారు సూచించారు.

## రూపా రాజా పాఠశాలలో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్** మండల పరిధిలోని నాగలూరు వద్ద ఉన్న రూపారాజా పీసీఎంఆర్ పాఠశాలలో ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ స్కూల్ నుండి ప్రైమరీస్కూల్ కు మారే రోజున ఈ గ్రాడ్యుయేషన్ జరుపుకుంటారని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలి పారు. విద్యార్థులు ఈ సంవత్సరం కలిసి చేసిన ప్రయాణాన్ని గుర్తుకు చేసుకుం టూ ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థుల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను చైర్మన్ అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ రూపారాజకృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వేసవికాలంలో ఎండలు తీవ్ర స్థాయిలో ఉండటంతో గోరంట్ల ప్రభుత్వాసుపత్రి డాక్టర్ బి వాసు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి టీవీ రమణ ఆధ్వర్యంలో గోరంట్ల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సింగిరెడ్డిపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు వడదెబ్బ రాకుండా ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు అందించారు. ఒరేస్ ప్యాకెట్లు ఆరోగ్య కేంద్రంలో లభిస్తాయని ద్రావణం తయారు చేసి తాగాలి, ఆశ ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ పార్టీ లభిస్తాయని ఆరోగ్య విస్తరణాధికారి టీవీ రమణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మల్లేశ్వరి, రంగనాథ్, శ్రీజ, ఆశా కార్యకర్తలు మంజుల, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## సహోద్యోగికి ఆర్థిక సహాయం అందించిన వైద్య సిబ్బంది



**రాప్తాడు మేజర్ న్యూస్:** మానవతా దృక్పథాన్ని చాటుకున్న ప్రాథమిక వైద్య శాల సిబ్బంది వైద్యాధికారి శివకృష్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సహోద్యోగికి రూ .26,500 వేలను గురువారం ఆర్థిక సహాయం అందించారు . ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ ప్రసన్నయపల్లి పంచాయతీలో ఆశా వర్కర్ గా పనిచేస్తున్న వీరమ్మ కూతురు అనారోగ్యంతో మెదడుకు సంబంధించిన వ్యాధితో బెంగుళూరులో చేయించుకుంటున్నదని విషయం తెలుసుకున్న ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి శివకృష్ణ , సిబ్బంది , ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు కలసి 26500 ఆర్థిక సహాయాన్ని ఆశా వర్కర్ వీరమ్మకు అందజేశారు . ఈ సందర్భంగా ఆశ వర్కర్ వీరమ్మ వైద్యాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష తేదీ మార్పు : ప్రిన్సిపాల్



అమడగూరు , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో (మోడల్ స్కూల్) 2025-26 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశం కోసం నిర్వహించే పరీక్ష ఈనెల 20వ తేదీ కి బదులుగా 21 తేదీ కి ప్రభుత్వ ఆదేశాలు మేరకు మార్చబడినట్లు నీ ప్రిన్స్పాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 21 వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటలు వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని ప్రిన్స్పాల్ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ ను ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా పొందవచ్చన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు.

## మానసిక, దివ్యాంగునికి ట్రై సైకిల్స్ పంపిణీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల పరిధిలోని తలమర్ల గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగునికి ట్రై సైకిల్ ను అందజేశారు. పుట్టపర్తికి చెందిన ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్‌ట్రస్ట్ సభ్యులు షామీర్ ఆధ్వర్యంలో తలమర్లలో నిరుపేద కుటుంబానికి చెందిన సుదర్శన్ కి 28 సంవత్సరాలు పుట్టినప్పటినుంచి మానసిక, నడవలేని నిస్సాహసితిలో ఉన్నాడు ఎక్కడైనా బయటికి తీసుకుని వెళ్లాలంటే చిన్నపిల్లల్లాగా ఎత్తుకొని వెళ్ళా వెళ్లాల్సి వస్తుంది. అందుకోసం వాళ్ళ కుటుంబ సభ్యులు ఒక ట్రై సైకిల్ కావాలని మా సంస్థ సభ్యులైన షామీర్కు తెలియజేయడంతో తక్షణమే స్పందించి, అన్నపూర్ణేశ్వరమ్మ కొత్తచెరువు వరలక్ష్మి జ్ఞాపకార్థంతో మా కమిటీ సభ్యులు షాకీర్, అలీ, కుంటిమద్ది రామంజి, గోపి చేతుల మీదుగా ట్రై సైకిల్ అందించడం జరిగింది.

## అశ్వ వాహనంపై శ్రీ చౌడేశ్వరి దేవి



అమడగూరు ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అశ్వ వాహనంపై భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అశ్వ వాహన కార్యక్రమాన్ని రెడ్డి వారి పల్లి కు చెందిన ఎస్ ఎల్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యు లు ఉత్సవ కార్య నిర్వాహకులు గా వ్యవహరించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో, ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో పూలు, విద్యుత్ లైట్లతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు ఉయ్యాలా సేవ పై దర్శనం ఇచ్చింది.ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం ఆర్కెస్ట్రా , చెక్కభజన, కోలాటం తదితర భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరికోట ను సందర్శించిన మండల విద్యార్థులు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినులు గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన యాత్ర లో భాగంగా శ్రీహరి కోట అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో తమదైన ప్రతిభ ను కనబరచి, అటువైపుగా పరిశోధనలు చేసి మానవుడు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులను ప్రోత్సాహించే దిశగా శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన విజ్ఞానయాత్రకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాండ్లపెంట విద్యార్థినులు అరీష సదాఫ్, లిఖిత, యశ్వని, షమ ఫిర్దోష్, మోక్షిత, నీహ తబ స్సుమ్, గీతిక, పూజిత ఎంపికయ్యారు. వీరు శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం ను సందర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుళరెడ్డి, రాజారత్నంలు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్ - నగదు స్వాధీనం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని కోవెలగుట్టపల్లి సమీపంలోని పొలాల్లో గురువారం పేకాట ఆడుతున్న ఏడుగురు ను పుట్టపర్తి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు గురువారం ఉదయం పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా , రూరల్ ఎస్సై లింగన్న తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు. ఇందులో, 7, గురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ ,60,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లింగన్న తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సరస్వతి విద్యా మందిరం విద్యార్థులకు ఇండియన్ టాలెంట్ పరీక్షల్లో గోల్డ్ మెడల్స్..



**హిందూపురం మేజర్ న్యూస్:** ముంబైకి చెందిన ఇండియన్ టాలెంట్ ఒలంపి యాడ్ పరీక్షల్లో పట్టణానికి చెందిన శ్రీ సరస్వతి విద్యా మందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురికి గోల్డ్ మెడల్స్ వచ్చినట్లు ప్రధానా చార్యులు ఆంధ్ర రత్నం అశోక్ కుమార్ తెలిపారు.ఇంటర్నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్ లో 7 వ తరగతి విద్యార్థి ని దీక్షిత,8 వ తరగతి విద్యార్థిని సాయి వర్ష,7వ తరగతి విద్యార్థిని ఖుష్బూ కుమారి,లకు గోల్డ్ మెడల్స్ లభించినట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో 6వ తరగతి సాయి వర్షిత ఎక్సెలెన్స్ మెడల్ అవార్డు పొందిందన్నారు. ఇంటర్నేషనల్ సోషియల్ స్టడీస్ ఒలంపియాడ్ లో 8వ తరగతి విద్యార్థిని ఏ.పవిత్రకు స్టేట్ లెవెల్ ఆరో ర్యాంకు సాధించి స్కాలర్ షిప్ గెలుచుకొందన్నారు.వీరితో పాటు 35 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలు నేర్పుతున్నామన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సైతం తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. మాతృ వందనం ప్రార్థనతో పాటుగా నైతిక ఆధ్యాత్మిక విద్యతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులను పాఠశాల ఆచార్యులు రాఘవేంద్ర, సోమశేఖర్, ప్రశాంతి, పూజా, లక్ష్మి,రాధ తదితరులు అభినందించారు.

## ఉద్యోగ భద్రతతోనే సంస్థ అభివృద్ధి



కదిరి, మేజర్ న్యూస్: ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి నప్పుడే సంస్థ గణనీయంగా అభివృద్ధి చెందుతుందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి.రమణ తెలిపారు. గురువారం డిమాండ్ల సాధనకు ప్లకార్డుల ప్రదర్శన లో చేపట్టారు. కదిరి డిపో నందు టీ విరామ సమయం లో ఉద్యో గులు భారీ గా పాల్గొని ప్ల కార్డుల ను గేట్ మీటింగ్ లో ప్రదర్శిం చి, నినాదాలు చేశారు. ఉద్యోగము వుంటుందో ఎప్పుడు ఊడుతుందో అని ఉద్యోగులు భయాందోళనలో ఉన్నారు, గతంలో అమలు చేసిన సర్క్యులర్ 1/19 ను యథాతతంగా అమలు చేసి, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాలని ఎన్.వి.రమణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వహీదా బేగం, రామచంద్ర, శ్రీనివాసులు, శ్రీరాం నాయక్, తిమ్మన్న, లీడర్ భాస్కర్, లక్ష్మీ నారాయణ, అక్రం మల్లికార్జున, రామ్మోహన్, గంగన్న, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించండి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గురు వారం మండలంలోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల క్షేత్ర సహాయకుల అధ్యక్షుడు రామాంజినే యులు, ప్రధాన కార్యదర్శి ఉత్తప్ప మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర సహాయకుల యూనియన్ పిలుపు మేరకు ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి పూజా కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని బలిజ పల్లి ప్రాథమిక పాఠ శాలలో గురువారం సరస్వతి దేవి పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా సరస్వతి దేవిని పూల మాలలతో అలంకరించి పురోహితులు వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు మంచి భవిష్యత్తు ఉండాలని సరస్వతి దేవికి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు కట్టుబడి గౌస్ లాజమ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువు కొని మంచి మార్కులు తెచ్చుకోవాలని, మీ తల్లిదండ్రులకు, మీకు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట చలమయ్య, గణేష్, టోపీ వలి, సుధాకర్, సుధాకర్ పుట్టా, సిఆర్పీ నరసింహులు, అంగన్వాడీ ఉపాధ్యా యులు అరుణమ్మ, బోధనేతర సిబ్బంది విమల,దాదాగిరి లక్ష్మీ నరసమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఈతోడు అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఒ జయంతి మాట్లాడుతూ పౌష్టికాహారం తో మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని సాగించవచ్చన్నారు. మొదటి 100 రోజులు ఆరోగ్య పరిస్థితుల గురించి వివరించారు. అంగన్వాడీలో అందించి పౌష్టికాహారం తో పాటు ఆకుకూరలు, పండ్లు తదితర పోషక ఆహా రాలు తీసుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ పోషణ పక్వాడ కార్యక్రమం ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామాంజులమ్మ, హేమలత, నాగలక్ష్మి, లతోపాటు ఈ తోడు సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన




తనకల్లు, మేజర్ న్యూస్ :వైద్య ఆరోగ్య శాఖ లోని ఆయుష్మాన్ ఆరో గ్య మందిరాలలో సిహె చ్ వోలు గా పని చేస్తు న్న గత 2 సంవత్సరాలు గా జీతా భత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సంబంధించి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గురువారం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాల సకాలంలో అందజేయాలని , నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను అందించాలని , హెచ్ ఆర్, ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్ పాలసీలను అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఈకేవైసీ చేయించుకోకపోతే రేషన్ రద్దు



లేపాక్షి, మేజర్ న్యూస్: ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోలో రేషన్ కార్డు కలిగి ఉన్న వినియోగ దారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించు కోవాలని.. అలా ఈ కేవైసీ చేయించుకుని వినియోగదారులకు మంజూరు చేసే రేషన్ బియ్యం ఇతర సరుకులు మంజూరు కావని సి ఎస్ డి టి రామ్మోహన్ నాయక్ తెలిపారు. గురువారం తాసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆదేశాల మేరకు లేపాక్షిలోని 14వ రేషన్ షాప్ ద్వారా ఎండియు వాహనాల్లో రేషన్ పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి మండల వ్యాప్తంగా 27 ఎఫ్ఈ షాపులు ఉన్నాయని, అందులో పది ఏపీ షాపులకు 10 శాతం అదనపు రేషన్ సరఫరా చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ షాప్ డీలర్లు చంద్రమౌళి ఎండియు వాహనదారుడు అభిషేక్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పురుషోత్తం రెడ్డి, రేషన్ కార్డు వినియోగదారులు పాల్గొన్నారు.

# వాస్తవాలను నిరూపించండి

**- గత వైసీపీ పాలనలో ఆర్థిక సంపాదనే ధ్యేయంగా మాజీ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు పనిచేశారు..**

**- టీటీడీ గత పాలకుల పై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర మేజర్ న్యూస్ :** గత వైసీపీ ఐదెళ్ళ పాలనలో టీటీడీ లో ఏమాత్రం అభివృద్ధి లేకుండా ప్రజా ప్రతినిధులు, టీటీడీ పాలకులు అక్రమ సంపాదనే ధ్యేయం గా పనిచేశారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, టీటీడీ గోశాలకు వచ్చి ఆవుల మృతిని నిరూపిస్తానని చెప్పిన మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి రోజా అవాస్తవాలను మాట్లాడుతున్నా౦న్నారు. సాధారణం గా ఒక నెలకు 10 నుండి 12 సహజ మరణంతో మృతి చెందుతాయన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి హయాంలో ఉన్నప్పుడు 80 గోవులు మరణించాయని ఆయన గుర్తు చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఉనికిలో లేని వైసిపి పార్టీ బలోపేతం కోసం వారు ప్రయత్నిస్తున్నారన్నారు. కోట్ల మంది టీటీడీ భక్తులను అయోమయం చేయడం కోసం, కూటమి ప్రభుత్వంలో టీటీడీపై అపవాదన వేసి రాజకీయ లబ్ధి పొందడమే ధ్యేయంగా మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలు ఉన్నాయని వారు తెలిపారు. కోట్ల మంది టీటీడీ భక్తులు ఆకలియుగ వెంకటేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే గత టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి మాత్రం టీటీడీని ఆదాయ మార్గంగా చేసుకుని అక్రమంగా సంపాదించుకున్నారన్నారు. విఐపి బ్రేక్ దర్శనాలను బ్లాక్ లో అమ్ముకున్న వ్యక్తులుగా వారు నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రక్రియలో భాగంగా వారు అవాస్తవాలను మాట్లాడుతున్నారని, అవాస్తవాలను నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు, టిటిడి భక్తులు లేరని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఎక్కడా తాగునీటి సమస్యలు రానివ్వద్దు

**- నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రానివద్దని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయం లోని తన ఛాంబర్ లో గురువారం మేయర్ మహమ్మద్ వసీమ్ నగరం లోని సమస్యలపై, త్రాగునీటి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నాయని త్రాగునీటి సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. లికేజీలు లేకుండా పైప్ లైన్ లను పరిశీలించాలని సూచించారు. అదే విధంగా మోటార్లు కలిపోయినా ఇబ్బంది లేకుండా స్టాండ్ బై మోటార్ ను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. స్టోరేజ్ ట్యాంక్ లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. నీటి వృధాను అరికట్టేందుకు ప్రజలలో అవగాహన కల్పించాల న్నారు. వేసవి ముగిసే వరకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని,నగరంలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. బ్లూ పైప్ ల ద్వారా అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నగరంలో అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ లో చెత్త ఎక్కువగా ఉందని ఎప్పుడు తరలింపు ప్రారంబిస్తారని వెంటనే ప్రారంభిచాలని ఆదేశించారు. చెత్త ట్రాక్టర్లు సక్రమంగా రావడంలేదని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయాన్నారు. మైకులు ఏర్పాచేసుకొవా లని చూచించారు. ఆరో రోడ్ లో లైట్లు వెలగడం లేదని వెంటనే చర్యలు చేపట్టాలని చూంచించారు. సమావేశంలో ఎన్ఈ చంద్రశేఖర్ ,ఈఈ షాకిర్ హుస్సేన్, నరసింహ, డిఈ సతీష్, ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ పెండింగ్ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలి

**సోషల్ మీడియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించండి: ఎస్పీ వి రత్న**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఎస్పీ ఛాంబర్ లో జిల్లా లో గల సబ్ డివిజన్ పోలీస్ వారీగా డీఎస్పీలతో పోక్సో కేసులు, లాంగ్ పెండింగ్ కేసులతో పాటు, సోషల్ మీడియా కేసులు, అసాంఘిక కార్యకలాపై ముఖ్యమైన కేసులపై సమీక్ష నిర్వహించారు. మహిళల సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి పోలీస్ స్టేషన్ లకు వచ్చే మహిళల పట్ల సభ్యత గా ప్రవర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. వీటి పైన ప్రత్యేక దృష్టి సాధించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు గా డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప , హేమంత్ కుమార్, శివన్నారాయణ స్వామి ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## 16వ ఆర్థిక సంఘం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తిరుపతి నగరంలో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆధ్వర్యంలో గురు వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా మున్సిపల్ కార్పొరేషన్ల నిర్వహణ పై పలు సూచనలు సలహాలు తెలుసుకున్నారు.

## మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించండి

**-జనసేన ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్:మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించండి అంటూ జనసేన ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన సోమవారం ఒక ప్రకటన లో వివరాలు వెల్లడించారు. మండలం పరిధిలోని ఆర్. డి. టీ కాలనీ లో కొందరు వ్యక్తులు జనసేన పార్టీ నుంచి వచ్చామని మీకు పింఛన్ లు, ఇల్లు ఇప్పిస్తామని కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది. అలాంటి వారిని నమ్మి మోస పోవద్దు అని తెలియజేస్తున్నాను. ప్రజలకు మేము ఎప్పుడూ మంచి చేస్తాము కానీ డబ్బులు వసూలు చేసి కాదని ప్రజలు దానిని గుర్తించాలి అని,అలాంటి కార్యక్రమం ఏదైనా చేసినపుడు ఆఫీసియల్ గా పత్రికా ముఖంగా మీకు తెలియజేయడం జరుగుతుంది అని తెలిపారు.

## అవార్డు అందుకున్న ఏఎస్ఐ శ్రీరాములు



అగళి మేజర్ న్యూస్ 26 ఏళ్ళ క్రితం హత్య కేసులో పెండింగ్ లో ఉన్న కేసుల చేదింపులో ప్రతిభ కనబరచిన మడకశిర సర్కిల్ పోలీసుల బృందంలో ఒకరైన అగళి మండలం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములు బుధవారం మంగళగిరిలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎస్పీ రత్న ల చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గుడిబండ మండలం దీన్నే హట్టి గ్రామంలో 1998 అక్టోబర్ 2న తిప్పేస్వామి తన భార్యపై ఉన్న అనుమానంతో ఆరు నెలల బాబును గొంతు నులిమి హత్య చేశాడు. ఈ మేరకు గుడిబండ పోలీస్ స్టేషన్లో 1998 అక్టోబర్ 18న భార్య ఫిర్యాదు చేసింది. అప్పటినుంచి నిందితుడు తిప్పేస్వామి తప్పించుకుని తిరుగుతూ కర్ణాటకలో నివాసం అంటూ తన కూతురు పెళ్లికి స్నేహితునికి పెళ్లి కార్డు ఇవ్వడానికి దిన్నేహట్టి గ్రామానికి రావడంతో పోలీసులు సమాచారం అందుకొని అతనిని పట్టుకొని అరెస్టు చేశారు. 26 సంవత్సరాల తరువాత నిందితుడిని అరెస్టు చేసినందుకు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అందించే ఏబిసిడి అవార్డుల్లో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు రాష్ట్రంలో రెండవ స్థానం లభించింది. ఈ సందర్భంగా మడకశిర సర్కిల్ పోలీసుల కృషిని ప్రశంసిస్తూ అవార్డు అందుకున్న వారిలో ఒకరైన అగళి ఏ ఎస్ ఐ శ్రీరాములు ఉండడంతో ప్రజలు ఆయన్ను అభినందించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## జిల్లా కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి పల్లె



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు అంజినప్పలు గురువారం పరిశీలించారు. జిల్లా కేంద్రం పుట్టపర్తి లో టీడీపీ కార్యాలయం పుట్టపర్తి సమీపంలోని మామిళ్ళ కుంట సమీపంలో నూతన కార్యాలయం రూపుదిద్దుకుంది. నూతన కార్యాలయాన్ని గురువారం పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. కార్యాలయంలో ఫర్నీచర్‌తో పాటు ఫ్యాన్లు కుర్చీలు తగినన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ , జిల్లా మంత్రులు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రులు , ఎమ్మెల్యేలు ,ఎంపీ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యం

**రాప్తాడు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకుల ప్రకటన**
**ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం**
**ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



**రామగిరి మేజర్ న్యూస్** దళితుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నది మరోసారి నిరూపితమైందని రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. అనంతపురంలోని పరిటాల సునీతమ్మ కార్యాల యంలో వారు ఇవాళ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. దళితులు ఎన్నో ఏళ్లుగా కన్న కల సాకరమవుతోందన్నారు. దీని కోసం గత 30ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నామన్నారు. 2000వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. అయితే కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టుకు వెళ్లడం వల్ల అది ఆచరణ సాధ్యం కాలేదన్నారు. కానీ ఈరోజు 24 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే ఎస్సీ వర్గీకరణ జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం లభించడం పట్ల యావత్ మాదిగలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూపు-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని.. దీని వలన ఇప్పటి వరకు నష్టపోయిన ఎంతో మందికి న్యాయం జరుగుతుందన్నారు. అలాగే త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా చూస్తామని చెప్పడం.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. అందుకే దళితులంతా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు స్పష్టం చేశారు. ఇన్ని రోజులు వైసీపీ దళితుల పేరు చెప్పి రాజకీయాలు చేసింది కానీ మా జాతికి చేసిన న్యాయం ఏమీ లేదన్నారు. పైగా మా ఓట్లతో గెలిచి మాకే అన్యాయం చేశారన్నారు. దళిత జాతి మొత్తం ఇక నుంచి టీడీపీ వెంటే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో లక్ష్మన్న, ఆనంద్, దస్తగిరి, కుమార స్వామి, ముత్యాలు, వెంకటప్ప, రామకృష్ణ, భైరవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన కూడేరు కేజీబీవీ పాఠశాల

**ప్రి న్సిపాల్ ఉమాదేవికి కూడేరు సర్పంచ్, తెదేపా నాయకులు ఘన సన్మానం..**



**కూడేరు మేజర్ న్యూస్:**-కూడేరు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థినిలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సూచనల మేరకు కూడేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ లలితమ్మ పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవిని గురువారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కలగళ్ల ఉపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో కూడేరు కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు నూరు శాతం ఉత్తిగత సాధించడం ఎంతో సంతోషకరమైనది అని మన జిల్లాలో కూడేరు గ్రామానికి కేజీబీవీ పాఠశాలకు ఎంతో మంచి పేరు రావడంపై పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి గారికి, అలాగే టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో డ్రాప్ అవుట్ విద్యార్థులు ఎక్కువగావెనుకబడిన కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి పేద కుటుంబాల నుండి వచ్చిన మీరు, మీ టీచర్లు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని పరీక్షలలో నూరు శాతం పాసు అయ్యారు అంటే మీ తల్లిదండ్రులకు మీ పాఠశాల టీచర్లకు ముఖ్యముగా ప్రిన్సిపాల్ ఉమాదేవికి ఎంతో పేరు ప్రఖ్యాతులు మీ విద్యార్థుల ద్వారానే ఆ పాఠశాలకు గౌరవం లభిస్తుందని వారు విద్యార్థులతో సంతోషాన్ని వ్యక్తం చేశారు, మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, నిరుపేదవిద్యార్థుల చదువుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని, మీరు బాగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మీరు పుట్టిన గ్రామానికి మీ తల్లిదండ్రులకు చదివే పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని, డాక్టర్ల గాను, లాయర్ల గాను,టీచర్ల గాను, ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ అధికారులు గాను, బ్యాంకు మేనేజర్ లాగా అను ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగి కావాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఆశీర్వదించారు, టీచర్లకు, విద్యార్థులకు,స్వీట్లు, బిస్కెట్లు పంచడం జరిగింది, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉమాదేవిని శాలువా పూలహారాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఉపాధ్యాయుడు మల్లికార్జున, తెదేపా నాయకులు బాటా వెంకటేష్, కొత్తపల్లి బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, మద్దినేని శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, అంకెభీమ, డీలర్ శివనాయక్, రాయమ్మ గారి వెంకటేష్ పాఠశాల విద్యార్థులు టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## 2024 జనాభా ప్రాతిపదికన

# గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వండి

**-16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు వినతి పత్రం అందించిన సర్పంచ్ సాకే తిరుపాల్**

**రాప్తాడు మేజర్ న్యూస్** :16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం తిరుపతిలో నిర్వహించిన సందర్భంగా అనంతపురం జిల్లా నుండి రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్ ఈ ముఖాముఖి కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా 16 ఆర్థిక సంఘం ప్రతినిధులకు 2024 జనాభా ప్రాతిపదికన ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు విడుదల చేయాలని వినతి పత్రాన్ని అందించాడు . ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపల్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ 2011 జనాభా ప్రాతిపదికన ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు అందిస్తున్నదని దీనివలన గ్రామాల్లో అభివృద్ధి పనులను చేయలేకపోతున్నామని ఇప్పుడు ఉన్న జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేస్తే గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ప్రతినిధులకు వివరించామని తెలిపారు.



## ఇబ్రహీం ఖాన్ మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆయుబ్ ఖాన్, యునుస్ ఖాన్ (ఖాన్ బ్రదర్స్) తండ్రి ఇబ్రహీం ఖాన్ గురువారం తెల్లవారుజామున స్వర్గస్తులైన విషయం తెలుసుకొని గోరంట్ల పట్టణంలో వారి స్వగృహం వద్దకు వెళ్లి ఇబ్రహీం ఖాన్ మృతదేహం వద్ద సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పి ఏ సి కమిటీ సభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల ఎంపీపీ, జడ్పీ కో ఆప్షన్, మాజీ టౌన్ కన్వీనర్, మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న రాప్తాడులో వాహనాలు వేలం



**రాప్తాడు మేజర్ న్యూస్:** రాప్తాడు పోలీస్ స్టేషన్లో పోలీసులు సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 22న వేలం వేస్తున్నట్లు రాప్తాడు సిఐ శ్రీహర్ష తెలిపారు. సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీజ్ చేసిన వాహనాలను నిల్వ ఉంచామన్నారు. ఈ 19 వాహనాలు పూర్తిగా అందుబాటులోకి రాని వాహనాలు అనితెలిపారు. వాహనాల వేలంలో పాల్గొనే వ్యక్తులు ముందుగానే పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

## ఆకాశంలో దర్శనమిచ్చిన సత్య సాయి బాబా వారి ప్రతిరూపం



**జిల్లా ఆధ్యాత్మికం, మేజర్ న్యూస్ :** పలు సేవా కార్యక్రమాలకు మారుపేరుగాంచిన పుట్టపర్తి గ్రామంలో జన్మించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు దేహాన్ని వీడి పంచభూతాలలో చేరిన కొన్నేళ్ల తరువాత ఆకాశంలో ప్రతిరూపంగా కనిపించడానికి ఆకాశం వైపు చూసిన ప్రతి ఒక్కరికి సత్య సాయి బాబా వారి ప్రతిరూప చిత్రాన్ని కనులారా గాంచినట్లు ప్రజానీకం చర్చించుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఆకాశంలో కనిపించిన శ్రీ సత్య సాయి బాబా వారి చిత్రం ఆకాశంలో ఎలా చేరిందన్నది స్వామి వారి భక్త బృందాలతో పాటు ప్రజానీకానికి తెలియాల్సి ఉంది.

## ఈనెలాఖరులోపు రేషన్ కార్డులకు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి

**బి అనంతపురం అర్బన్ తహాశీల్దార్ హరికుమార్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్, రూరల్ గ్రామ పంచాయతీలోని ప్రజలు రేషన్ కార్డులకు ఈ కేవైసీ నీ ఈ నెలాఖరులోపు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అర్బన్ తహాశీల్దార్ హరికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం అర్బన్ లో 9791 మంది, రూరల్ గ్రామపంచాయతీలో 7393, మొత్తం 17,184 మంది రేషను కార్డుదారులు ఈకేవైసీ పెండింగ్ ఉన్నాయని, ఈ కేవైసీ పూర్తి చేసుకోకపోతే సంబంధిత రేషన్ కార్డుదారుల యూనిట్లు తొలగించనున్నట్లు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయని తహాశీల్దార్ తెలిపారు. కావున ఈకేవైసీ పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుదారులు వెంటనే సంబంధిత గ్రామ విఆర్ఓ, చౌక ధాన్యపు డిపో డీలరు, ఏం డి యు ఆపరేటర్ ల వద్ద బయోమెట్రిక్ యంత్రాలలో వేలిముద్రలు వేసి ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు.

## నూతన దర్గా కమిటీ అధ్యక్షులుగా మాణిక్యం బాబా



**కొత్తచెరువు మేజర్ న్యూస్** మండల కేంద్రమైన కొత్తచెరువులోని హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి దర్గా నూతన కమిటీని ఆమోదిస్తూ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని అనంతపురం ఒక బోర్డు ఆడిట్ ఇన్స్పెక్టర్ మణిక్యం బాబా కు ఉత్తర్వులు అందించారు. దర్గా కమిటీ నూతన అధ్యక్షులుగా మాణిక్యం బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులుగా జగరాజుపల్లి అబ్దుల్ షఫీ, కార్యదర్శిగా ముంటిమడుగు ఇమాంసాబ్, కోశాధికారిగా సయ్యద్ అన్వర్ లతోపాటు కార్యవర్గ సభ్యులుగా రోషన్ సాబ్, నబి రసూల్, ఏజాజ్, బద్వేల్ షర్ఫుద్దీన్ , సలీం ఖాన్ లో ఎంపికయ్యారు. నూతన కమిటీ ఏర్పాటు పట్ల కొత్తచెరువు గ్రామ ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

### – మృతుడికి ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: తోటలోని పంటకు నీరు పెట్టాలని వెళ్లిన కౌలు రైతు కావలి ఎర్రస్వామి (54) విద్యుత్ షాక్ కు గురై కానరాని లోకాలకు వెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నాటకలోని బళ్లారి జిల్లా రూపనగుడి గ్రామానికి చెందిన కావలి ఎర్రిస్వామి(54) సుమారు 20 ఏళ్ల క్రితం మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన కావలి మహదేవితో వివాహం అయింది. అత్తమామలకు కుమారులు లేకపోవడంతో ఇల్లరికం ఉన్నాడు. తోటలోకి వెళ్లిన ఆయన వ్యవసాయ విద్యుత్ మోటార్ వేయడానికి ప్రయత్నించగా మోటార్ ఆన్ కాలేదు. పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లి వ్యవసాయ కనెక్షన్ చెక్ చేస్తుండగా విద్యుతాఘాతానికి గురై మృతి చెందాడు. గ్రామస్థుల ద్వారా సంఘటనను తెలుసుకున్న అర్బన్ సీఐ జయానాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## స్కౌట్‌లో చేరడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ లక్షణాలు పెంపొందుతాయి



గార్లదిన్నె మేజర్ న్యూస్: స్థానిక ఆదర్శ పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు జనవరి 3 నుండి ఏప్రిల్ 2 వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో చేరిన 24 మంది స్కౌట్స్ 20 మంది గైడ్స్ విద్యార్థులు ప్రవేశ సిలబస్ పూర్తి చేసుకోవడం జరిగింది. అందులో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ సిలబస్ పై పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో నాయకత్వం లక్షణాలు, దేశభక్తి, పరోపకారం, ప్రకృతి పరిరక్షణ, సోదర భావం పెంపోంది%శీ%పచేయాలి. అదేవిధంగా ప్రథమ చికిత్స విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు బాధితులను ఎలా ఆదుకోవాలని విధానాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయలు నేర్పిస్తారని, విద్యార్థులకు ఈ సర్టిఫికేట్స్ ఉన్నత చదువులకు ఉపయోగపడతాయని అన్నారు. . ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, స్కౌట్ మాస్టర్ నాగరాజు , గైడ్ కెప్టెన్ వాణి పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లలో ప్రాథమిక తరగతులు విలీనం చేయడం సమంజసం కాదు..

### ఏపీ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : హై స్కూల్ లలో ప్రాథమిక తరగతులు విలీనం చేయడం సమంజసం కాదని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అన్నారు. 117 జీవో పూర్తిగా రద్దుచేసి హై స్కూల్ లోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపి ప్రాథమిక పాఠశాలలకు పూర్వవైభం తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తుంటే విద్య వ్యవస్థలోని అధికారులు ఒకటి రెండు తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేయడం ఎంతవరకు సమంజసం అని శ్రీనివాస్ నాయక్ ప్రశ్నించారు.

## ఐటిఐ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

### – పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బాబావలి




హిందూపురం మేజర్ న్యూస్:– ఐటిఐ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బాబావల్లి డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాలలో గురువారం 21 మందితో నూతన కమిటీని ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ఐటిఐ విద్యార్థులకు గత సంవత్సరానికి సంబంధించిన అమ్మ ఒడి పథకం కింద ప్రతి ఐటిఐ విద్యార్థికి రావాల్సిన 16,200 డబ్బులు కేవలం 4100 రూపాయలు మాత్రమే వచ్చాయి గత సంవత్సరానికి సంబంధించి 3 విడుదల ఇంకా పెండింగ్లో ఉన్నాయి దీని కారణంగా ప్రవేట్ ఐటిఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు కట్టలేక అనేక ఆర్థిక ఇబ్బందులు నడుమ చదువు సగంలోనే మానేసి పరిస్థితి నెలకొన్నది కనుక వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అ రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ దానితోపాటు తల్లికి వందనం పథకాన్ని దానికి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు పట్టణ నాయకులు విక్రమ్, మహేష్, సురేష్ ,నాగేంద్ర, మంజునాథ్, అభిరామ్ పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమితోనే మాదిగల రిజర్వేషన్ సాధ్యమైంది

### – రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్




హిందూపురం మేజర్ న్యూస్: – మాదిగల రిజర్వేషన్ చిరకాల కాంక్ష ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమైందని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ పేర్కొన్నారు.స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ లో మాదిగల కుల సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాదిగల రిజర్వేషన్ అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు.మాదిగలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పీఎస్ పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన పోరాట ఫలితం గానే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి స్పందించి రాష్ట్ర క్యాబినెట్ లో రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా ఆమోదం తెలపడం, ఆ తర్వాత క్యాబినెట్ ఆమోదం రిపోర్టును పార్లమెంట్ కి పంపడం హర్షించ దగ్గ విషయమని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ కల్పనకు కృత నిశ్చయంతో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు ఉన్నప్పటికీ మాదిగ రిజర్వేషన్ గూర్చి పట్టించుకోలేదని అదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దృఢ సంకల్పంతో మాదిగ రిజర్వేషన్ అమలుకు ఆమోదం తెలపడం చాలా సంతోషమని ఈ చారిత్రక నిర్ణయం ఒక టిడిపి తోనే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు సతీష్ కుమార్, నాగేంద్రమ్మ,రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎన్ టి రామాంజినమ్మ , నాయకులు మోదశివ, సుమో శీను ,ఆంజనేయులు ,రామకృష్ణ , నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు – సిఐ నరేందర్ రెడ్డి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా వేదిక చేసుకుని ఇష్టానుసారంగా అసభ్య పదజాలంతో దూషణలు చేయడం సమంజసం కాదని అలాంటి వారి పట్ల ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపడతామని నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో సిఐ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఓ మీడియా ప్రతినిధి పై నల్లమాడ మండలానికి చెందిన నాయకులు సోషల్ మీడియాలో అనుచితంగా పోస్ట్ లు పెట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తు తరాలకు ఇలాంటి పద్ధతులు మంచివి కాదన్నారు. ప్రజల కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందన్నారు . ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ చట్టం పరిధిలో పని చేస్తామన్నారు. మండ లంలో పేకాట ఆడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడించేవారు గుర్తించామని, వీరిపైన పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేయనున్నట్లు సిఐ తెలిపారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, మీడియా వారి పైన దాడులు చేస్తే ప్రభుత్వమే దాడి చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. మీడియా ప్రతినిధులు కూడా తప్పు చేస్తే



అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవలె తప్ప దాడులు చేయడం సోషల్ మీడియా వేదిక ద్వారా వారి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాల పట్ల భంగం కలిగించడం నేరమవుతుం దన్నారు. అందుకోసం నల్లమాడ మండలం లో పేకాట ఆడే వారిని గుర్తించామని త్వరలోనే వీరిపైన చర్యలు ఈ పేకాట పైన ఇప్పటికే రెండు మూడు టీములు పరిశీలించాయని, ఎక్కడెక్కడ ఎవరెవరు స్థావరాలు ఉన్నాయా గుర్తించామని త్వరలోనే వీరి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా పేకాట ఆడే వారికి వారి భార్యలు ఈ వ్యసనం మంచిది కాదని సూచించాలని, వారిలో మార్పు రాకపోతే 100 ఫోన్ చేసి తెలియజేసి లేదా నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ కి సమాచారం అందిస్తే అలాంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే అలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు.

## కెజిబివి విద్యార్థినుల ప్రతిభ

పరిగిమేజర్ న్యూస్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు ఇంటర్మీడియట్లో అద్భుత ఫలితాలు సాధించారు.పరిగి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అర్చన 893/1000 కే భార్గవి 881/1000అంజలి859/1000 మూడు స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపాల్ సువర్ణమ్మ గురువారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో శ్రీలేఖ 446/500 రాధమ్మ 440/500 శాలిని 438/500 మూడు స్థానాల్లో మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 400 మార్కులు పైన ఏడు మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు

## సేవాభారత్ ట్రస్ ఆధ్వర్యంలో అన్నదానం

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవభరత్ సతీమణి డాక్టర్ నిర్మల పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో ఉన్న అనాదలకు సేవా భారత్ ట్రస్ట్ , ఆకలి బందం తరపున గురువారం అన్నదానం చేసినట్లు నిర్వాహకులు జి.గంగాధర్, నాగయ్య, కుమార్, సురేష్, నాగరాజు, రమేష్ తెలిపారు. అలాగే డాక్టర్ నిర్మలా మేడం పుట్టిన రోజు సందర్భంగా ఆమెతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలవ భరత్ కూడ పాల్గొన్నట్లు వారు తెలిపారు.



## దళితుల భూములను ఆక్రమించిన వ్యక్తులపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూడేరు మండలం కడదరగుంట గ్రామంలో ఎస్సీ రైతులకు సంబంధించిన భూమిని సర్వే నంబర్ 27:1 ఎకరాలు 10.99 సెంట్ల భూమిని అక్రమంగా ఆన్లైన్ ఎక్కించుకున్న తూ ప్పటి ఈశ్వర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు దళిత సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళితుల భూములను ఆక్రమించుకున్న అగ్రకులాలపై కేసు నమోదు చేస్తూ దర్యాప్తును వెంటనే చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఎస్పీ కు ఆదేశాలిస్తూ కేసు రిజిస్టర్ అయిందని, ప్రస్తుతం ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని ఎస్పీ సమాధానం ఇచ్చారు. ఈ కేసులో త్వరతగతిన పురోగతిని సాధించి దళితులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు నేరిమెట్ల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్సీ ఎస్టీ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మినుగా రామాంజనేయులు, సీసీ ఓబులేసు,చిన్న పెద్దన్న, బాధిత రైతులు రామచంద్ర, రమేషు, పెద్దన్న ఓబులప్ప, కిష్టప్ప, పోలప్ప ,మారుతి, ఆదిలక్ష్మి, సునీత,తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగం నష్ట పోకుండా బ్యాంకర్లు రెన్యువల్ చేపట్టాలి : ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల రైతాంగం నష్ట పోకుండా అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగేలా సకాలంలో పంట రుణాల రెన్యువల్స్ జరిగేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టి సహకరించాలని గురువారం మండల పరిధిలోని రాళ్ల అనంతపురం క్రాస్ లో గల కెనరా బ్యాంక్ ను సందర్శించిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ బ్యాంక్ అధికారులకు సూచించారు. ప్రస్తుత పంట రుణాల రెన్యువల్స్ కు అవసరమైన వన్ బి, అడంగల్ సాంకేతిక కారణాలు, భూ సర్వే కారణంగా ఆన్లైన్లో వాటి వివరా లు రైతులు వాటిని పొందలేని పరిస్థితి. నెలకొందని తద్వారా సకాలంలో పంట రుణాలు రెన్యువల్సు చేయలేకపోవడంతో వారిపై అదనపు భారంపడే అవకాశం ఉందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితి కారణంగా రైతాంగం తీవ్రంగా దెబ్బతినిం దని ప్రస్తుత ఖరీఫ్ సాగుకు అవసరమైన పెట్టుబడి లభించక ఇబ్బందులు పడుతు న్నారని, పంట రుణాల రెన్యువల్స్ చేసిన వారికి ఆసరాగా ఉంటుందన్నారు. ప్రభుత్వం కరువు మండలాలలో పంట రుణాలను రీ షె డ్యూల్ చేయాలని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ లో వివరాలు లేకపో వడంతో రెవెన్యూ అధికారులు మ్యాన్యువల్ గా వన్ బి, అడంగులను ఇస్తు న్నారని వాటిని బ్యాంకర్లు ఆమోదించి సకాలంలో పంట రుణాలు రెన్యువల్ చేయాలన్నారు. రైతుల ఎదు ర్కొంటున్న సమస్య లను బ్యాంకు అధికారులు తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలన్నారు. అవసరమైన తాము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామ న్నారు. ఈ విషయమై తాసిల్దార్ ఫోన్ చేయగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను ఆర్డిఓ దృష్టికి తెచ్చామని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టడానికి బ్యాం కర్లతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని, ఆన్లైన్లో వివరాలు చూపండి రైతులకు తాత్కాలికంగా మాన్యువల్ పద్ధతిలో వన్ బి అడంగల్ ను అందిస్తున్నామని ఎంపీపీకి తెలిపారు. రైతాంగానికి జీవనోపాధి కల్పించే వ్యవసాయ సాగుకు అవసరమైన పంట రుణాలను సకాలంలో అందించడానికి బ్యాంకర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వ యంతో కృషి చేసి రైతులను ఆదుకో వాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి, రామాంజనే యులు, ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

# నీటి కుంటలో పడి యువకుడు ఆత్మహత్య



రాయదుర్గం, మేజర్ న్యూస్: కుటుంబసభ్యులు మందలించడంతో మనస్థాపానికి గురై రవి(23) అనే యువకుడు నీటి కుంటలో పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు లేట్ బోయ వెంకటేశులుకు ముగ్గురు కుమారులు. అందులో చిన్న కుమారుడు దాసరి రవి (23) గార్మెంట్ పనులు చేస్తూ మద్యానికి బానిస అయ్యాడు. అడపా దడపా కుటుంబసభ్యులు మందలించిన సమయంలో ఇల్లు వదిలి అలిగి పోయేవాడు. అతనే తిరిగి వచ్చేవాడు. ఈ క్రమంలోనే మూడు రోజుల క్రితం మద్యానికి బానిసై ఆరోగ్యం పాడు చేసుకుంటున్నావు అంటూ కుటుంబసభ్యులు మందలించారు. దీంతో అలిగి ఇల్లు వదిలి వెళ్లిన రవి గౌడలే అవుట్ సమీపంలోని హనుమంతప్పకుంట లో పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈత రాకపోవడంతో ఆయన మృతి చెందాడు. మూడు రోజుల తరువాత (గురువారం) మృత దేహం తేలడంతో సమాచారం అందుకున్న పోలీసులు మృతి దేహాన్ని బయటకు తీసి దాసరి రవిగా గుర్తించారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు.

# ఎస్సీ సామాజిక వర్గం ఎప్పటికీ సీఎం చంద్రబాబుని మర్చిపోదు

## – ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ ఆమోదంపై అర్బన్ టీడీపీ సెల్ నాయకుల హర్షం




అనంతపురం సిటీ మేజర్ న్యూస్: బిఎస్సీ సామాజిక వర్గం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి ఎప్పటికీ రుణపడి ఉంటుందని అనంతపురం అర్బన్ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో వారు అర్బన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ముందుగా క్యాబినెట్ లో ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లితెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ,లి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్ లు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనేనన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి నిరూపించారన్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూపు-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదం తెలపడం హర్షనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మా ఎస్సీ సామాజిక వర్గం పై చూపిన చొరవను ఎప్పటికీ మరువలేమన్నారు. ఎప్పటికీ మేమంతా ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ, తెలుగుయువత జిల్లా కార్యదర్శి ఋషివర్ధన్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కదిరప్ప, హరికృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టుల భూసేకరణను వేగంగా పూర్తి చేయాలి..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ ఈల సర్వే , నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ ఈ పార్క్ ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టియస్ చేతన్, ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలన్నారు. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్ఎమ్ఈ ల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా ఎంఎస్ఎమ్ఈ డేటా తేడాలు ఉండరాదన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బు చెల్లించాలని ఒత్తిడి తేవద్దు

## – జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్‌కు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సూచన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్స్ పథకము వర్తించు అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఫీజు రియంబర్స్మెంట్ కు అర్హులైనటువంటి విద్యార్థుల నుండి ముందస్తుగా ఫీజులు వసూలు చేయుట, ప్రభుత్వం నుండి అందవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ అందలేదనని, ఫీజును విద్యార్థులే కట్టాలని యాజమాన్యాలు బలవంతముగా వసూలు చేయడం, విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని మార్కుల ధ్రువీకరణ పత్రములు, విద్యార్థులకు హాల్ టికెట్స్ మంజూరు చేయకుండా, పరీక్షలను రాయనివ్వకుండా, ఇబ్బందుల గురిచేసే కళాశాలలపై ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 81 ప్రకారం సంబంధిత కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటూ, ఫీజు రీయింబర్స్మెంట్ పథకము నుండి నిషేదిత జాబితా (బ్లాక్ లిస్ట్) ఉంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గత ఏడాది నవంబర్ 24 న అన్ని కళాశాలలో ప్రిన్సిపల్ కు ఆదేశాలు జారీ చేశారని, ఈ విషయాన్ని అన్ని కళాశాల యాజమాన్యాలను గుర్తించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో కొన్ని కళాశాలల యాజమాన్యాలు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ పథకము కింద అర్హులుగా గుర్తింపు పొందిన విద్యార్థుల నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కొందరు విద్యార్థుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని. ఈ విషయమై ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను, కలెక్టర్ సూచనలను పరిగణ లోకి తీసుకోవాలని కళాశాల యాజమాన్యాలకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు కళాశాలలు, యాజమాన్యాలు సహకరించాలని డిడి తెలిపారు.

# ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సి. మల్లికార్జున



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్లో అనంతపురం జిల్లా వాసులకు చోటు లభించింది. ఏపీ రాష్ట్ర రైతు సంఘం అనంతపురం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మల్లికార్జునను తమిళనాడులోని నాగపట్నం కేంద్రంగా మూడు రోజులుగా అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహా సభలలో జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్లికార్జున గత మూడు దశాబ్దాలుగా జిల్లాలో విద్యార్థి, కార్మిక, రైతు పక్షాన అనేక పోరాటాలు చేసి.. వారి హక్కులను పరిరక్షించారు. అనేక కేసులు ఎదుర్కొని.. ప్రజా పోరాటాల్లో విజయాలు సాధించారు. జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని రైతుల సమస్యలు, వారికి జరుగుతున్న అన్యాయంపై పోరాడి న్యాయం జరిగేలా పోరాటాలు చేపడతామని మల్లికార్జున తెలిపారు.

# ఏపీ హజ్ కమిటీ మెంబర్‌గా రేష్మ పర్వీన్ నియామకం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఏపీ హజ్ కమిటీ మెంబర్ గా తాడిపత్రి కి చెందిన న్యాయవాది, టిడిపి మహిళా కౌన్సిలర్ రేష్మ పర్వీన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ మైనార్టీ వెల్ఫేర్ (విజిలెన్స్) శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తాడిపత్రి కి చెందిన టిడిపి మహిళా కౌన్సిలర్ రేష్మ పర్వీన్ మొదటినుంచి జెసి కుటుంబానికి విశ్వాసపాత్రులుగా ఉంటున్నారు. గడచిన వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో 75 మున్సిపాలిటీలకు గాను మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఒక్క తాడిపత్రి మున్సిపాలిటీ మాత్రమే టిడిపి వశమయింది. తాడిపత్రి మున్సిపాలిటీలోని 27 వ వార్డు నుండి ఆమె టిడిపి తర పున పోటీ చేసి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీస్ వెల్ఫేర్ (విజిలెన్స్) శాఖ నియమించిన ఏపీ హజ్ కమిటీ లో రేష్మ పర్వీన్ కు స్థానం దక్కింది. దీంతో ఈమె నియామకం పట్ల స్థానికంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రేష్మ పర్వీన్ గురువారం 'సూర్య' ప్రతినిధితో మాట్లాడారు. ఒక సాధారణ గృహిణిగా ఉన్న తనకు టిడిపి తరపున కౌన్సిలర్ గా ఎన్నికై ప్రజాసేవ చేసేందుకు అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డికి తాను ఎంతగానో రుణపడి ఉంటానన్నారు. ఏపీ హజ్ కమిటీ మెంబర్ గా తనను నియమించినందుకుగాను రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి హామీలోని అవినీతిని అరికట్టండి : ఎంపీటీసీ



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల వ్యాప్తంగా ఉపాధిహామీ పనులలో జరుగుతున్న అవినీతిని అధికారులు వెంటనే అరికట్టాలని బి.పప్పూరు ఎంపీటీసీ శంకర్ యాదవ్ తెలియజేశారు.నార్పల మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఉపాధిహామి అధికారులను ఆయన ప్రశ్నించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీటీసీ శంకర్ యాదవ్ మాట్లాడుతూ నార్పల మండలంలో ఉపాధి హామీ పనులలో పనులకు వెళ్తున్న వారి కంటే పనులకు వెళ్ళని వారికి ఎక్కువ బిల్లులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పనులు చేయని వారికి బిల్లులు ఎక్కువ పడుతున్నాయని తాము కూడా ఎందుకు పనులు చేయాలని నిర్లక్ష్య ధోరణి కూలీలలో కలుగుతోందని తెలియజేశారు.సక్రమంగా పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పనులు చేస్తున్న వారికి సరైన బిల్లులు అందించాలని తెలియజేశారు.బండ్లపల్లి, పప్పూరు,సిద్ధిరాచర్ల తదితర గ్రామాల ఉపాధి కూలీల తమ దృష్టికి సమస్యను తీసుకు వచ్చారని వెంటనే ఉపాధి హామీ సిబ్బంది,అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.స్పందించక పోతే ఈ సమస్యను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మరియు ఉపాధిహామి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతామని తెలియజేశారు.వెంటనే ఉపాధిహామి అధికారులు తగు చర్యలు తీసుకొని ఉపాధిహామీ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బ్రాహ్మణపల్లి సీపీఎం శాఖ కార్యదర్శిగా వెంకటేశ్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి సిపిఎం శాఖా కార్యదర్శిగా సాకే వెంకటేశ్ ఎన్నుకున్నట్లు సి పీ ఎం పార్టీ సభ్యులు ఈ యస్ వెంకటేశ్ , బ్యల్ల అంజీ తెలిపారు. ఈమేరకు వారు గురువారం గ్రామం లో 6 మందితో యాజిలరీ శాఖ సమావేశం నిర్వహించారు .ఈ అజలరీ శాఖలో ఉన్న మిగతా ఐదు మంది సభ్యులు సాకే వెంకటేష్ ని ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశం పార్టీ జిల్లా సభ్యులు ఈఎస్ వెంకటేష్ , పుట్టపర్తి మండలం పార్టీ కార్యదర్శి బాల అంజి సమావేశంలో యాజులరి శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే వెంకటేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి శాఖ కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు సీపీఎం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం పార్టీ మరింత అభివృద్ధి కోసం కృష చే స్తానని ప్రస్తూతం వ్యవసాయ కార్మిక సంఘం లో పనిచేస్తానని తెలిపారు.

## అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏ. కాటమయ్య

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతు సంఘం నాయకుడిగా జిల్లాలో సుదీర్ఘకాలం పోరాటాలు నిర్వహించిన ఏ కాటమయ్య తమిళనాడులో నాగపట్నం లో జరిగిన అఖిల భారత కిసాన్ సభ ( ఏఐకేఎస్) జాతీయ సభలలో జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ రైతు సంఘం ఉమ్మడి అనంతపురం కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పనిచేసిన కాటమయ్య , ప్రస్తుతం రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో రైతులు పండించిన పంటలకు పంటలకు గిట్టుబాటు ధర, కరువు, పకృతి విపత్తులతో పంటలను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, కరువుతో, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతులను ఆదుకోవాలని ఇలా అనేక పోరాటాలలో కాటమయ్య ఎంతో చురుగ్గా పనిచేశారు. ఆయన చేసిన పోరాటానికి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడంతో భవిష్యత్తులో రైతాంగ సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కాటమయ్య తెలిపారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం అగ్నిమాపక వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల కు అగ్ని మాపక సిబ్బంది కరపత్రాలు పంచి, వివిధ అగ్ని ప్రమాదాలపై మంటలు ఆర్పే పద్ధతులను విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి విజయ్ కుమార్, సిబ్బంది,. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# సజావుగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం




నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నార్పల మండల సాధారణ సర్వసభ్య సమావేశం సజావుగా ముగిసింది .నార్పల మండల ఎంపీపీ నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షతన,ఎంపీడీఓ భాస్కర్ రాయల్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు,నార్పల జడ్పిటిసి మరియు జెడ్పీ వైస్ చైర్మేన్ వేదాంతం నాగరత్నమ్మ,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని విజప్తి చేశారు.ఐకేపీలోని కొన్ని మహిళా సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేయడంలో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.సీసీలకు ఇష్టమైన వారికి లోన్లు మంజూరు చేస్తూ ఇష్టం లేని వారిని తిప్పుకోవడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు.మండల వ్యాప్తంగా ప్రజలకు,రైతులకు విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరగా విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఉన్న విద్యుత్ అధికారి స్పందించకపోవడంతో సమస్యలు ఉండేవని తాను ఇక్కడికి వచ్చాక సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ వస్తున్నానని ప్రజాప్రతినిలకు తెలియజేశారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు కమ్యూనిటీ హాల్ సెంటర్లలో నిర్వహిస్తున్నారని కొన్ని అంగన్వాడీ కేంద్రాలకు కనీస సౌకర్యాలు కూడా లేవని పలువురు సర్పంచులు తెలియజేశారు.దీనిపై స్పందించిన ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ అసలు సర్వసభ్య సమావేశానికి ఐసిడిఎస్ సిడిపిఓ ఎందుకు రాలేదని మీరు ఎందుకు సమావేశానికి వచ్చారని అక్కడికి వచ్చిన సూపర్ వైజర్లను ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సమస్యలు,భూ సమస్యలను రెవెన్యూ అధికారులు వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.అయితే సర్వసభ్య సమావేశంనకు తహశీల్దార్ హాజరు కాకపోవడంతో ఆర్ఐ సమావేశానికి వచ్చారు.ఆర్ఐ ని వివరణ కోరగా తహశీల్దార్ వీసీ లో ఉన్నారని తెలిపారు. మరి మీరెందుకు వచ్చారని కనీసం డిప్యూటీ తహశీల్దార్ అయిన రావాలి కదా అని ఎంపీడీఓ ప్రశ్నించడం జరిగింది.పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఎప్పుడు సర్వసభ్య సమావేశం నిర్వహించిన కొంతమంది మండల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరుకాకుండా తప్పించుకుంటున్నారని వీరిపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓకు తెలియజేశారు.దీంతో స్పందించిన ఎంపీడీఓ సర్వసభ్య సమావేశంనకు హాజరుకాని అన్నిశాఖల అధికారుల వివరాలు వారి జిల్లా అధికారులకు గౌరవ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా,రైతు సమస్యలు పరిష్కరించడంతో పాటు మండల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు అందరూ కలిసి నార్పల మండల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏంపీపీ నాగేశ్వరరావు యాదవ్ , ఏంపీడీఓ భాస్కర్ రాయల్ ,జెడ్పీ వైస్ ఛైర్మేన్ వేదాంతం నాగరత్నమ్మ,ఏపీఓ ఎర్రమ్మ,ఏఓ చెన్న వీరస్వామి, హౌసింగ్ డీఈ రామూర్తి,ఏంఈఓ క్రిష్ణయ్య,ఆర్ డబ్ల్యూయస్ ఏఈ జనార్ధన్ ,విద్యుత్ శాఖ ఏఈ నీలకంఠం,ఏంపీటీసీ శంకర్ యాదవ్ ,సర్పంచ్ సాకే రామాంజనేయులు, పలువురు సర్పంచ్ లు,పలువురు ఏంపిటీసీలు, సచివాలయ సిబ్బంది,ఉపాధిహామి సిబ్బంది,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయండి



అనంతపురం మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ పరిధిలో గల రాజీవ్ కాలనీ గ్రామపంచాయతీ లో నివసిస్తున్న మహారాష్ట్ర వలస కూలీలు గత 40 సంవత్సరములుగా మహారాష్ట్ర నుండి వలస వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. రాజీవ్ కాలనీ లో నివాసాలు ఏర్పాటు చేసుకుని కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఎన్ని ప్రభుత్వాలు మారిన మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయలేదని. స్థానిక రాజీవ్ కాలనీ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లిన మహారాష్ట్ర కు చెందిన రాజీవ్ కాలనీ వాసులు గురువారం అర్జీ అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఫోన్ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి, శోభ,రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఈడీ కేసులను ఉపసంహరించాలి

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి డిమాండ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కేంద్ర వైఖరి నిరసిస్తూ సోనియా, రాహుల్ గాంధీ ల పై ఈడి కేసులను వెంటనే ఉపసంహరించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ హెరాల్డ్ కేసు లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జి షిట్లో చేర్చినందుకు నిరసనగా, ఏపీసీసీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిలా రెడ్డి అదేశలమేరకు అనంతపురం డిసిసి జిల్లా అధ్యక్షుడు వై.మధు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి సప్తగిరి సర్కిల్ కూడలిలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తూ తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాల వేసి మెమోరాండం అందజేసి సోనియా, రాహుల్ గాంధీల పై పెట్టిన ఈడి కేసులను కేంద్రం వెంటనే ఉపసంహరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బైలా ప్రసాద్, వడే శీనన్న,, %ఎ% చంద్ర, %యి% చంద్ర అబ్బాస్, ప్రసాద్ రెడ్డి, ఉప్పర రమేష్, రామ్ చరణ్ యాదవ్, మైనార్టీ నగర అధ్యక్షుడు శర్మస్ వలి, కృష్ణ, కృష్ణ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు మూర్తి, నాయకులు నరసింహ రెడ్డి,యాత్ నాయకులు కిషోర్ రెడ్డి. వెంకట్ రెడ్డి,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మండల కన్వీనర్ నరసింహారెడ్డిని పరామర్శించిన రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి

**మడకశిర మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి రొల్ల మండల కన్వీనర్ నరసింహారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్ణాటక రాష్ట్రం తుమకూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న ఆయనను గురువారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన నరసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన నరసింహారెడ్డికి ధైర్యం చెబుతూ, ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

